రాష్ట్ర ప్రభుత్వం తీరు మార్చుకోవాలి

కలెక్టర్ కార్యాలయం ఎదుట మృతిచెందిన గిరిజన విద్యార్థుల ఫోటోలతో ధర్నా

విశాలాంధ్ర-బెలగాం : గిరిజన విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా బాధ్యత లేకుండా ఉందని, తీరు మార్చుకోవాలని లేదంటే తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందని పలు ప్రజా సంఘాల నేతలు, విద్యార్థులు హెచ్చరించారు. ఈ మేరకు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మృతి చెందిన గిరిజన విద్యార్థుల ఫోటోలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ విద్యా సంస్థల్లో గిరిజన విద్యార్థుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యం వలన విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన విద్యా సంస్థల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించి గిరిజన సంక్షేమ శాఖ విద్యా సంస్థల్లో గిరిజన విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన గిరిజన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం, ఉద్యోగాలు ఇవ్వాలని, సురక్షితమైన తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవి కుమార్, బి.ఎస్.పి పార్టీ నాయకులు పి. శివ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తీళ్ల గౌరీ శంకర్రావు, ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఈవి నాయుడు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి. సంగం, ఎఐఎస్ఎఫ్ నాయకులు వికాస్, బుజ్జి, కార్తీక్, చరణ్, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు గణేష్, మల్లేష్, చందు, గౌరీశ్వరీ, బిఎస్పీ పార్టీ నాయకులు చిన్నారావు, గిరిజన విద్యార్థులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతోనే పథకాన్ని ముందుకు తీసుకువెళ్లగలం

ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మన్యం జిల్లా కమిటీ

విశాలాంధ్ర-మక్కువ : దేశంలో అయ్యా, రాష్ట్రంలో గ్రామీణ ఉపాధి హామీ పథకానికి జరుగుతున్న నష్టాన్ని ఆ పథకంలో పనిచేసిన కూలీలందరినీ ఏకం చేసి, పోరాటాలు నడపడం ద్వారానే పథకాన్ని ముందుకి తీసుకువెళ్లగలమని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మన్యం జిల్లా కమిటీ తెలిపింది. గురువారం ఈనెల 22న మన్యం జిల్లా 10వ మహాసభ జరుగనున్న నేపథ్యంలో ప్రచార కార్యక్రమం మక్కువ మండలంలో దుగ్గేరు, పనసభద్ర, సంబర, వైయస్వలస గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం ప్రచారం చేపట్టింది. ఈ సందర్భంగా మండల నాయకులు కె. ఆనంద్ మాట్లాడాతూ వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల పోరాటాలతో వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నిధులు తగ్గిస్తూ తద్వారా ఎత్తివేయాలని చూస్తుందని ఆరోపించారు. ఈ పథకంలో మొదట ఉన్న అనేక అలవెన్సును నేడు కుదించారని, హక్కుల కోసం వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం పోరాడి ఉపాధి హామీ చట్టానికి రక్షణ కవచంగా నిలిచిందని కొనియాడారు. దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో నికరమైన కూలీ లేని పేదవాళ్లందరికీ ఈ చట్టం ఎంతో ఉపయోగపడిందని ఆ ప్రాధాన్యతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్వతీపురంలో జరిగే 10వ జిల్లా మహాసభలో భవిష్యత్తులో జిల్లాలో ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ఉపాధి హామీ పథకానికి జరిగే నష్టం పై ఏ విధమైన పోరాటాలు చేపట్టాలని అనే విషయాన్ని చర్చిస్తామని ఈ మహాసభలు జయప్రదానికి జిల్లాలో మేధావి వర్గం అండగా నిలవాలని, కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంత్రం మహాసభలకు సంబంధించి ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలోమండల నాయకులు ఎం గౌరమ్మ, భాస్కరరావు పాల్గొన్నారు.

పర్యాటకుల సందర్శనార్థం మొగనాలి జలపాతం ప్రారంభం

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం తాడికొండ గ్రామ సమీపంలో ఉన్న మొగనాలి (తాడికొండ) జలపాతాన్ని పర్యాటకుల సందర్శన కోసం గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ & కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మరియు జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే కి కలెక్టర్ గారికి స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జలపాతానికి సమీపంలో ఉన్న వనదేవతకి పూజలు నిర్వహించారు. పర్యాటకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కాఫీ అండ్ ఫాస్ట్ ఫుడ్ షాప్‌ను ప్రారంభించారు. జలపాతంలో ఉన్న ప్రకృతి అందాలను వీక్షించారు. ప్రభుత్వ విప్ మరియు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సహజ సిద్ధ జలపాతాలని అభివృద్ధి చేయడం జరుగుతుందని, దానిలో భాగంగా ఈరోజు మొగనాలి(తాడికొండ) జలపాతాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. జలపాతాన్ని చూడడానికి వచ్చే పర్యాటకులకు కోసం తాడికొండ గ్రామం నుండి జలపాతం వరకు వెళ్లే విధంగా బైక్ రైడర్స్ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కడ్రక మల్లేశ్వరరావు, ఏఎంసీ చైర్‌పర్సన్ కడ్రక కళావతి, మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజ్, ఎంఈఓ చంద్రశేఖర్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, తహసిల్దార్ శేఖరం, ఐటిడిఎ మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏనుగుల సంచారం... ప్రజల్లో భయం... భయం...!

- వరి రైతుల్లో ఆందోళన...
- మండల గ్రామాల చుట్టూ గజరాజుల ప్రదక్షిణ

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండల పరిధిలోకి ప్రవేశించిన ఏనుగుల గుంపు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది. ముఖ్యంగా వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలకు కంటిమీద కునుకు లేకుండా ఉంది. ఏ నిమిషం తమ పంట పొలాల్లో చేరి ఏనుగులు బీభత్సం సృష్టిస్తాయో అన్న ఆందోళన రైతుల్లో నెలకొంది. గత వారం రోజులుగా మండల పరిధిలో ప్రవేశించిన ఏనుగుల గుంపు పరిసర గ్రామాల్లో సంచరిస్తూ తిరిగి యథా స్థానమైన చౌక్కాపు వాని వలస ప్రాంతాన్ని చేరుకున్నాయి. గురువారం నాటికి ఏనుగుల గుంపు చౌక్కాపు వాని వలస సమీప ప్రాంతాల్లో సంచరిస్తూ దర్శనమిచ్చాయి. కొమరాడ మండలంలోని తిష్ట వేసిన గజరాజుల గుంపు మండలంలోని కృష్ణ పల్లి గ్రామం మీదుగా ఎల్. ఎన్. పురం దాటుతూ చొక్కాకు గాని వలస చేరుకున్నాయి. ఆయా గ్రామ పరిసర పంట పొలాల్లో ,తోటల్లో రెండు మూడు రోజులు సంచరించి అక్కడి నుంచి ఎమ్మార్ నగరం గ్రామం మీదుగా సంఘం వలస దాటుతూ గంగాపురం పరిసరాలు చేరి అక్కడి చెరువుల్లో శ్వే దా తీరాయి. ఈ తరుణంలో హిందూపురం, గంగాపురం గ్రామాల్లో ఏనుగుల గుంపు గ్రామంలోకి ప్రవేశిస్తాదన్న ఆందోళనలో ప్రజలు భయభ్రాంతులకు గురై రాత్రి నిద్రాహారాలు లేక కాలం గడిపారు. ఏనుగుల గుంపును మళ్లించే ప్రక్రియలో అటవీశాఖ అధికారులు బాణాసంచా కాలుస్తూ భారీ శబ్దాలు చేయడంతో వాటి ప్రయాణ గమ్యాన్ని గజరాజులు మార్చుకున్నారు. తిరిగి గత రెండు రోజులు నుండి వెళ్లిన మార్గం ద్వారానే ఏనుగులు ఎంఆర్ నగరం మీదుగా సంఘం వలస గ్రామ సమీపంలో గల ధాన్యం నెలలో కాస్త బీభత్సం సృష్టించి తిరిగి చొక్కా పువ్వ వాని వలస మైదాన ప్రాంతాన్ని చేరుకున్నాయి. గడిచిన వారం రోజులు ఏనుగుల గుంపు మండలంలోని వివిధ గ్రామాల్లో పంట పొలాల్లో తోటల్లో సంచరించిన ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదని చెప్పాలి ముందస్తుగా అటవీశాఖ పోలీస్ శాఖ సమన్వయంతో ఆయా గ్రామ ప్రజలను అప్రమత్తం చేయడం రాత్రివేళలా ఎలిఫెంట్ ట్రేకర్స్ అప్రమత్తంగా ఉండి ప్రజలను సమీప ప్రాంతాలకు వెళ్లకుండా కట్టడి చేశారు. ప్రాణనష్టమైతే సంబవించలేదని చెప్పాలి. గాని గజరాజుల ఈ సంచారం వల్ల కొంతమేర పంట నష్టం మాత్రం వాటిల్లింది. అయితే ఈప్రయాణం అలా ముందుకు సాగి కొమరాడ మండలం చేరుకుంటుందో...? లేక తిరిగి భూ భ్రమణం చేసినట్లు మళ్లీ మండలం వైపు చూస్తారో నన్న ఆందోళన ప్రజలతో పాటు అధికారుల్లో నెలకొంది. అదే జరిగితే వేలాది ఎకరాల్లో ఉన్న వరి పంట గజరాజుల పాలిట నాశనమయ్యే పరిస్థితి లేకపోలేదు. ఇప్పటికే వరి చేను చివరి దశకు చేరుకుంది. ధాన్యం చేతికి అందే పరిస్థితుల్లో గజరాజులు చొరబడి పంటను నాశనం చేస్తే రైతులు ఇబ్బందులు పడడమే కాకుండా , ఆర్థికంగా అప్పుల పాలై పరిస్థితి లేకపోలేదు. వరి ధాన్యం తినేందుకు ఏనుగులు కూర్చుండిపోయే పరిస్థితి లేకపోలేదు. ఈ విషయంలో అటవీశాఖ అధికారులు దృష్టిలో పెట్టుకొని ఏనుగుల గుంపును ఇతర ప్రాంతాలకు మళ్లించే చర్యలు ముమ్మరం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ఎమ్మెల్యే చొరవతో ఎట్టకేలకు నిడగల్లు-జగన్నాథపురంకు బిటి రోడ్డు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని నిడగల్లు -జగన్నాథ పురం గ్రామాలమధ్య రహదారి సదుపాయం లేక రెండు గ్రామాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారు. ఎన్నోసార్లు ఎంతోమందికి విజ్ఞప్తి చేసిన ఫలితం లేకపోయింది. ఎన్నో ప్రభుత్వాలు మారిన తమ సమస్యను ఎవరూ పరిష్కరించడంలేదని రెండు గ్రామాలప్రజలు శాసనసభ్యులు బోనెల విజయ్ చంద్ర దృష్టికి తీసుకుని వెళ్లగా, ఆయన వెంటనే స్పందించి ఉపాధి హామీ పథకంకింద రెండు కోట్ల రూపాయలను మంజూరు చేయించారు.దీంతోపాటు ఆయనకృషితో శరవేగంగా నిడగల్లు జగన్నాథపురం తారురోడ్డుపనులు తొందరగా చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర చొరవతో తమకు ఎంతో మంచి జరిగిందని, ఆయన మేలు ఎన్నటికీ మరువలేమని నిడగల్లు, జగన్నాథపురం ప్రజలందరూ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. గురువారం నాడు పనులను డిఈ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరగగా, ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కీలక నేత గాజాపు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ సూర్యనారాయణ,సర్పంచ్ ఆరుద్రమ్మ, ఉప సర్పంచ్ బర్ల సింహాచలం, రిటైర్డ్ హెచ్ ఎం మరడాన శివున్నాయుడు, గంట శ్రీనివాసరావు, శనపతి ప్రసాద పాత్రుడు, పరవాడ తిరుపతి నాయుడు, కర్రి రామకృష్ణ, శనపతి శ్రీను, ఉరిటి సింహాచలం, చికా రామకృష్ణ తదితరులు పాల్గొని ఎమ్మెల్యేకు గ్రామంతరపున ధన్యవాదాలు తెలిపారు. రెండు గ్రామాల మధ్య దీర్ఘకాలంగా సమస్యగా ఉన్న రోడ్డును ఎమ్మెల్యే నిర్మించడంతో త్వరలో నిడగల్లు గ్రామంలో ఎమ్మెల్యేకు ఘనసత్కారం చేయడం జరుగుతుందని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గౌతు వేణుగోపాల్ నాయుడు తెలిపారు. ఎమ్మెల్యే చొరవవలనే 50ఏళ్ల సమస్యకు పరిష్కారం జరిగిందని వేణుగోపాల నాయుడు తెలిపారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

ఐసిడిఎస్ జి.సుగుణకుమారి

విశాలాంధ్ర-సాలూరు : బాలికలు అన్ని రంగాల్లో రాణించాలంటూ గురువారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కోటిపాం జిల్లా హైస్కూల్లో కేజీబీవీ కళాశాలలో విక్రంపురం జడ్పీహెచ్ హై స్కూల్ విద్యార్థులకు బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పిఓ జి సుగుణ కుమారి మాట్లాడుతూ బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులకు బాలికల ఉన్న హక్కుల చట్టాలపై గురించి అవగాహన కల్పించారు బాలికల విద్య ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వ్యాచరచన పోటీలు నిర్వహించి మొదటి రెండు మూడు ప్రతిభ కనిపించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి ఏ సత్యనారాయణ జి.తవిటినాయుడు ప్రధానోపాధ్యాయులు సూపర్వైజర్స్ శారదంబ మంగమ్మ అంగన్వాడి కార్యకర్తలు బాలికలు పాల్గొన్నారు.

నిహాల్ ఆసుపత్రి వైద్యులచే ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-సాలూరు : మండలంలో పురోహితునివలస పంచాయతీ కేంద్రంలో బుధవారం సాయంత్రం ఉచిత వైద్య శిబిరాన్ని సాలూరు పట్టణంలో ఉన్న నిహాల్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వారు నిర్వహించారు. వైద్య శిబిరంలో సుమారు 200 మంది రోగులు వైద్య సహాయాన్ని పొందారు. 50 మంది వరకు దీర్ఘకాలిక రోగులను గుర్తించి వారికి మందులను ఉచితంగా అందించడం జరిగిందని నీహాల్ ఆసుపత్రి నిర్వహకులు డా.బంకురు అప్పలనాయుడు తెలిపారు. ప్రస్తుతం గ్రామలలో జ్వరాలు అధికంగా ప్రబలడంతో రోగుల సహాయార్థం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో గైనికాలజిస్ట్ ద్రాక్షాయని, ఆర్థోపెడిక్ జయదేవ్, దంతవైద్య నిపుణులు మాధురీలు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. పురోహితుని వలసతో పాటు సమీప గ్రామాల ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారని డా.అప్పలనాయుడు తెలిపారు.

సీలేరు ఎస్సైగా ఎండి యాసిన్

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరు ఎస్సైగా ఎండి యాసిన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. శ్రీకాకుళం జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేసిన యాసిన్ అల్లూరి జిల్లాకు బదిలీపై వచ్చారు. ఈ మేరకు యాసిన్‌కు సీలేరు ఎస్ఐగా బదిలీ చేస్తూ ఇక్కడ పనిచేసిన ఎస్ఐను అల్లూరి జిల్లా స్పెషల్ బ్రాంచ్ బదిలీ చేస్తూ ఎస్పీ అమిత్ బర్ధార్ ఆదేశాలు జారీ చేశారు.

సాండికోరి గ్రామంలో మంచినీటి కష్టాలు

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం దుప్పులవాడ పంచాయతీ సానికోరి గ్రామంలో గత నాలుగు రోజులుగా గ్రామస్తులు మంచినీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక చేతిపంపు పని చేస్తున్నప్పటికీ బోరు కొట్టిన వెంటనే నీళ్లు రాకపోగా అందులో నుంచి మలినాలు వస్తున్నాయని స్థానికులు వాపోయారు. మరొక చేతిపంపు పని చేయటం లేదని కరెంటు మోటార్ కూడా మరమ్మతులు గురైందని వారు తెలిపారు. ఎండాకాలానికి ముందే మంచినీటి సమస్య ఏర్పడడంతో గ్రామస్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు మరమత్తులు చేయించి నీటి ఎద్దడిని తీర్చాలని వారు కోరుతున్నారు.

మన్యంలో మొరాయిస్తున్న పల్లెవెలుగు ఆర్టీసీ సర్వీసులు

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రయాణికుల సౌకర్యార్థం మన్యంలో నడుపుతున్న పల్లె వెలుగు ఆర్టీసీ సర్వీసులు ఎక్కడ పడితే అక్కడ మొరాయిస్తున్నాయి. ఈ క్రమంలో గురువారం నర్సీపట్నం డిపోకు చెందిన గుమ్మిరేవుల పల్లె వెలుగు ఆర్టీసీ సర్వీసు కండిషన్లో లేని కారణంగా కొలపరి గ్రామ సమీపంలో నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. కొండ రహదారిలో మన్యం మలుపుల వద్ద ఎత్తైన ప్రాంతాలు కలిగి ఉండడం వలన మన్య ప్రాంతానికి కండిషన్లో ఉన్న ఆర్టీసీ సర్వీసులు మాత్రమే నడపాలని ఈ సందర్భంగా ప్రయాణికులు కోరుతున్నారు.

కళ్లకు గంతలు కట్టుకొని మోకాళ్లపై నిరసన

విశాలాంధ్ర-హుకుంపేట : మండలంలో గల మజ్జివలస, తుంబవలస గ్రామాలకు చెందిన గ్రామస్తులతో గిరిజన సంఘం ఆధ్వర్యంలో నల్ల జెండాలు, బెడ్డిలతో కళ్లకు గంతలు కట్టుకొని మోకాలు వేసి నిరసన ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల కార్యదర్శి, పోరాట కమిటీ నాయకులు టి క్రిష్ణరావు, కన్వీనర్ కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి రాష్ట్ర పర్యటనలో బాగంగా, ఆదివాసి గిరిజన సంఘం, హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ వ్యతిరేక పోరాట కమిటీ పిలుపుమేరకు నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనకు నిరసిస్తూ మజ్జివలస గ్రామంలోనే గురువారం ఈ నిరసన కార్యక్రమం జరిగిందన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మా ణం కోసం కేంద్ర పర్యావరణ అను మతులు వెనక్కి తీసుకోవా లని,ఏకపక్షంగా ప్రభుత్వం విడుదల చేసిన 51,13, ఈ రెండు జీఓ లను రద్దు చేయాలని, వారు డిమాండ్ చేశారు. హైడ్రో పవ ర్ ప్రాజెక్టును వెతిరేకిస్తూ ఆదివాసు లు చేపడుతున్న ఆందోళనాలను. దృష్టిలో ఉంచుకొని గిరిజన మంత్రి సంధ్యారాణి, కలెక్టర్ దినేష్ కుమార్ హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ పను లు నిలిపి వేస్తున్నట్టు, ఆదివాసులు ఆందోళన చెందనక్కర లేదని చేసిన ఆదేశాలను ప్రభావిత ప్రాంత ప్రజ లు, పోరాట కమిటీ నాయకులు ఏమాత్రం విశ్వసనీయత చూపటం లేదన్నారు. రెండు జీఓ లు రద్దుచేసి శాశ్వతంగా హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం ఆపేయాలని వారు డిమాండ్ చేశారు.జీఓలు రద్దు చేయకపోతే ఉద్యమాలు ఆపే ప్రసక్తే లేదన్నారు. శుక్రవారం చలో కలక్టరేట్ కార్యక్రమం విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, కన్వీనర్ సురేష్ కుమార్, ఎంపీటీసీ హరిబాబు, పోరాట కమిటీ సభ్య లు, నాయకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆట సామాగ్రి, పుస్తకాల వితరణ

విశాలాంధ్ర-అనంతగిరి : అనంతగిరి మండలం, చిలకల గడ్డ ఆదర్శ ప్రాథమిక పాతశాల విద్యార్థులకు పాతశాల ఉపాధ్యాయులు లిశ్రీ నరాజి మల్లేశ్వరరావులి క్యారమ్స్, రింగ్, చెస్, వాలీబాల్, స్కిప్పింగ్, లూడో మరియు నోట్ పుస్తకాలు పెన్సిల్స్, ఎరైజర్స్, కలర్ పెన్సిల్స్ తమ సొంత నిధులతో పాతశాల ప్రధానోపాధ్యాయులు లికిల్లో నోకుల్ దాస్‌లి, సహ ఉపాధ్యాయులు లిజమిలి లక్ష్మణమ్మ, వట్టాసి వనిత, శ్రీదేవిలలి సమక్షంలో వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాతశాల ఉపాధ్యాయులు నరాజి మల్లేశ్వరరావు మాట్లాడుతూ. పాతశాల విద్యార్థు లను విద్యాభివృద్ధి చేయడంలో... పాతశాల క్రమంగా విద్యార్థులు రావడానికి, విద్యపై ఆసక్తి చూపడానికి.. ఈ సామగ్రి దోహదపడుతుందని ఈ సందర్భంగా తెలియ జేశారు. పాతశాల ప్రధానోపాధ్యాయులు కిల్లో నోకుల్ దాస్ మాట్లాడుతూ సేవా కార్యక్రమంలో మరింత విస్తృతపరచాలని ఈసందర్భంగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాతశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కుమ్మరిపుట్‌లో ప్రభుత్వ స్థలం కబ్జా...

- పట్టించుకునేవారే కరువైన వైనం
- చూసీచూడనట్లుగా వదిలేస్తున్న రెవెన్యూ పంచాయతీ అధికారం
- జిల్లాస్థాయి అధికారులు ప్రభుత్వ స్థలాల కబ్జాలపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి జిల్లా పాడేరు మండలంలోని రోజురోజుకు 1/70 చట్టానికి తూట్లు పొడుస్తూ గిరిజనేతరులు బినామీ పేర్లుతో అక్రమ నిర్మాణాలు చేస్తుంటే మరో వైపు ప్రభుత్వ స్థలాలు అక్రమనాలు పెరుగుతూనే వస్తుంది. కుమ్మరిపుట్‌లో అక్రమం జరిగినా స్థలానికి గతంలో రెవిన్యూ అధికారులు ఈ స్థలం ప్రభుత్వ స్థలమని ఆక్రమణ చేస్తే కటిన చర్యలు తీసుకొంటామని హెచ్చరిక బోర్డు పెట్టారు. గత కొంతకాలం మౌనంగా ఉండి హెచ్చరిక బోర్డు రాత్రికి రాత్రే తొలగించి మరల అక్కడే నిర్మాణానికి స్థలం సదును చేసి కొలతలు తీసుకొని రెడీగా నిర్మాణానికి సిద్ధం చేస్తున్న రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అదే మార్గాన అధికార్లు రాక పోకలు చేస్తూ కూడా చూసి చూడనట్లు వ్యహరిస్తూ వదిలేస్తున్నారు. అంటే అధికార్లు పైన అడవిడి లోపాల సెటిల్ మెంట్ చేస్తున్నారనేది దీని బట్టి స్పష్టంగా అర్థం అవుతున్నట్లు అనిపిస్తుంది. ఇదే సమాచారం రెవెన్యూ అధికార్లుకు చెప్పినా స్పందించలేదు. అంటే ముందుగానే కుమ్మక్కు అయ్యారని ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రంలో అక్రమ నిర్మాణాలపై జిల్లా ఉన్నత సయి అధికారులు దృష్టి సారించాలని పలు గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాన్ని అధికారులు స్పందించి ఆ స్థలం ఆక్రమణ జరగ కుండా జాగ్రతలు తీసుకుంటారో లేదో వేచిఉండాల్సి ఉంది.

పాడేరు నడిబొడ్డున 1/70 చట్టానికి తూట్లు పొడుస్తూ అక్రమ నిర్మాణాలు

- నిద్రమైకంలో పాడేరు పీసా కమిటీ
- గిరిజనేతరులతో కుమ్మక్కు
- పట్టించుకోని పంచాయతీ రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లాపాడేరు కేంద్రంలో రోజు రోజుకు 1/70చట్టానికి తూట్లు పొడుస్తూ గిరిజనేతరులు బినామీ పేరుతో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారు. దానికి అరికట్టాల్సిన పీసా కమిటీ నిద్రమైకంలో ఉండి లోలోపరి గిరిజనేతరులకు కొమ్ము కాస్తూ కుమ్మక్కు అయ్యారని ఆరోపణలు గట్టిగా వినిపిస్తుంది. అంటే అవుననే సమాధానం రాక తప్పడం లేదు. ఎందుకంటే పాడేరు నడిబొడ్డున అంబేద్కర్ సెంటర్ సమీపంలో గిరిజనుడి పేరిట బినామీ గిరిజనేతరుడు పబ్లిక గా దుకాణ సముదాయం చేస్తున్నా ఇటు రెవిన్యూ, పంచాయతీ కార్యదర్శి అటు పీసా కమిటీ సభ్యులు అందరూ కుమ్మక్కుఅయి చూసి చూడనట్లు వ్యహరిస్తూ నిర్మాణాలు జరగకుండా నిరోధించలేక పోతున్నారు. మండల తహసిల్దార్ కు సమాచారం ఇస్తే నాకు సంబంధం లేదని, ఇది పంచాయతీ వారు చూసుకోవాలని చెప్తూ తప్పించు కొంటున్నరు అటు పంచాయతీ వారికి సమచారం ఇస్తే మాకు సంబంధం లేదు రెవెన్యూ అధికార్లు చూసుకోవాలని ఒకరిపై ఒకరు చెప్పుకొంటూ కాలం గడిపేస్తున్నారు. ఇంతలో హాయిగా కాలర్ ఎగరేస్తూ గిరిజనేతరుడు అంతస్తు మీద అంతస్తు నిర్మాణాలు అధికార్ల కళ్ళ ముందే నిర్మాణాలు పూర్తి చేస్తున్నారు. ఒక్కప్పుడు ఇదే నిర్మాణానికి అప్పటిపాడేరు సబ్ కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ నిలిపేయాలని హుకుం జారిచేయడంతో తాత్కాలికంగా నిలిపేశారు. కాగా ఆ అధికారి బదిలీ పై వెళ్ళి పోయారు. బినామీ పేరుతో గిరిజనేతరుడు భవన నిర్మాణం పూర్తి చేశాడు. అంతటితో ఆగకుండా ఆ గిరిజనేతరుడే మళ్ళీ దుకాణ సముదాయం నిర్మాణానికితెర తీస్తూ పబ్లిగ్గా రెండు రోజులు నుండి పనులు చేస్తున్నరు. కాని అటుగా అధికార్లు వెళ కూడా చూసి చూడనట్లు వ్యహరిస్తూ వదిలేస్తున్నారు. అంటే ఎంత అమ్ముడు పోయారో అర్థం అవుతుంది. గిరిజన సంఘ నేతలు కూడా మౌనం వీడి 1/70 చట్టం అమలు కోసం పోరాటం చేయాలని పలువురు మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కావున ఇప్పటికైనా స్పందించి ఆ నిర్మాణం నిలిపేస్తారో లేక కొమ్ము కాస్తూనా రెవెన్యూ, పంచాయతీ అధికార్లు, పీసా కమిటీ సభ్యులకు సహకరిస్తూ కొమ్ము కాస్తారో వేచి చూడాల్సిందే మరి.

మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-జి.మాడుగుల : పోలీసుల ఆధ్వర్యం నిర్వహించిన మెగా మెడికల్ క్యాంప్ కు విశేష స్పందన లభించింది. గురువారం మద్ది గరువు వారపు సంతలో కరిగిన వైద్య శిబిరానికి విశాఖ పట్నం నుండి వైద్యులు వచ్చి గిరిజనులకు వైద్య సేవలు అందించచారు. ఈ వైద్య శిబిరంలో వివిధ రోగాలకు సంబంధించిన 700 మంది వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు.పాడేరు డీఎస్పీ సహబాజ్ అహ్మద్ జి.మాడుగుల సీఐ శ్రీనివాస్ రావు, ఎస్సై షణ్ముఖరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. వైజాగ్ మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి నుండి ప్రత్యేక వైద్య బృందం రోగులను పరీక్షనిర్వహించారు. ఈ కార్యక్రమం లో జి.మాడుగుల ఎంపీపీ లోంబోరి అప్పలరాజు, వివిధి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రహదారి సౌకర్యం కల్పించండి మహాప్రభో...

జర్రెల కొత్తూరు గ్రామస్తులు ఆవేదన

విశాలాంధ్ర-చింతపల్లి/జీకే వీధి : జీకే వీధి మండలంలోని జర్రెల పంచాయతీకి చెందిన జర్రెల కొత్తూరు గ్రామస్తులు రహదారి సౌకర్యం కల్పించాలని అధికారులను అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాలుగా తమ గ్రామం రహదారి సౌకర్యానికి నోచుకోలేదన్నారు. రహదారి సౌకర్యం కల్పించాలంటూ పలుమార్లు స్పందన కార్యక్రమంలో తెలియజేయటం జరిగిందన్నారు. రహదారి సమస్యను అల్లూరి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఏళ్ళు గడుస్తున్నా అధికారుల నుంచి ఇటువంటి స్పందన లేదన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా, తమ గ్రామానికి రహదారి సౌకర్యం కోసం ఏ ప్రజా ప్రతినిధి, ఏ అధికారి పట్టించుకోలేదని అన్నారు. పలుమార్లు పత్రిక ప్రకటనలు చేసినా ఏ అధికారి స్పందించలేదన్నారు. గ్రామంలో ఆరోగ్యం మరియు గర్భిణీ లకు మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించాలంటే డోలీమోతలు తప్పని పరిస్థితి నెలకొందన్నారు. మా గ్రామంలో వంతెన సౌకర్యం లేక సమయానికి గ్రామంలోకి అంబులెన్స్ వాహనం రాలేని దుర్భర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రికి తరలించలేని సందర్భంలో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. వర్షాకాలంలో వాగు ఉప్పొంగి ప్రవహిస్తున్న సమయంలో నిత్యావసర సరుకుల కోసం బయటికి వెళ్ళలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వంతెన సౌకర్యంలేక పాఠశాలకు వెళ్లే విద్యార్థులు సైతం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామంలో గృహనిర్మాణ పనులు చాలా వరకు నిలిచిపోయాయన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం పంచాయితీలో తీర్మానం చేసి తాత్కలికంగా వాహనాలు నడవటానికి పంచాయితీ నిధులతో తూరలు వేసి వాటిపై మట్టి పోసి నడవటానికి దారి కల్పించుకోవటం జరిందన్నారు. ఇప్పటికైనా అల్లూరి జిల్లా కలెక్టర్, పాడేరు ఐటిడిఏ అధికారులు ఆలోచన చేసి మా గ్రామానికి రహదారి, వంతెన సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విరోజి నాగరాజు, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి, పంచాయతీ అధ్యక్షులు చిక్కుడు అశోక్, కూటమి నాయకులు సంతోష్, రామచంద్రరావు, చిన్నతల్లి, వైసిపి నాయకులు చిన్నబ్బాయి, స్వామినాథం, వార్డు సభ్యులు భగవాన్, సత్తిబాబు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

బాణసంచా షాపులకు అనుమతులు పొందాలి : అడిషనల్ ఎస్పీ పంకజ్‌కుమార్ మీనా

విశాలాంధ్ర-చింతూరు : దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా విక్రయం కోసం అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని చింతూరు అడిషనల్ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా తెలిపారు. అక్రమంగా అనుమతులు లేకుండా బాణ సంచా విక్రయం జరిపితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. బాణసంచా అమ్మకం దారులు ముందుగానే అనుమతులు పొందడం ద్వారా ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా చట్టబద్ధంగా విక్రయాలు జరుపవచ్చునని అడిషనల్ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా పేర్కొన్నారు.

కేజీబీవీలో ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : మండల కేంద్రం కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బాలికలు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు, వివిధ అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఎస్తేరి రాణి, ప్రిన్సిపల్ భవాని, సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో అర్జున్‌రావు ఆధ్వర్యంలో ఉల్లాష్

అక్షర ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా వాలంటీర్ టీచర్‌లు 150 మందికి శిక్షణ

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో అర్జున్‌రావు ఆధ్వర్యంలో 2వ రోజు ఉల్లాష్ - అక్షర ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా వాలంటీర్ టీచర్ లు 150 మందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎంపీడీఓ అర్జున్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంనకు స్వచందంగా సేవభావంతో ముందుకు వచ్చిన అందరు వాలంటరీ టీచర్స్‌లకు అభినందనలు తెలిపిరి అలాగే మన జిల్లా అక్షరాష్యత అభివృద్ధిలో మీ భాగస్వామ్యం చాలా అవసరం అని ఎక్కడ ఐతే అక్షరాష్యత ఎక్కువ ఉంటుందో అక్కడ ప్రజల సామజిక, ఆర్ధిక, రాజకీయ అభివృద్ధి కూడా అధికంగా ఉంటుంది అని ఉదా కేరళ రాష్టం అభివృద్ధిని గూర్చి వివరించడం జరిగింది. తదుపరి టిఓటి ఏపిఎం జయకుమార్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఇందులో పొందు పరిచిన ఎనిమిది పాఠ్యంసములు మరియు అవి మన నిత్య జీవితం లో మనకు విద్య లేకపోవడం వలన మనము ఎటువంటి అవరోదాలు ఎదురుకుంటున్నాం అలాగే మనము అక్షర జ్ఞానం పొందడం వలన మన కు ఎదురు అయ్యే సమస్యలు ను ఎలా అదిగమించగలం అనేది ఉదాహరణ పూర్వకంగా వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏవో జేఈ ఎన్.ఆర్ ఈజీఏ ఉపాధి హామీ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

విద్యార్థులకు శక్తి టీంల అవగాహన

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం పార్వతీపురం సబ్ డివిజన్ ఎఎస్పీ అంకిత సురాన ఆదేశాల మేరకు పార్వతీపురం శక్తి టీమ్స్, పోలీస్ అధికారులు, సిబ్బంది గురువారం పార్వతీపురంలో వున్నటువంటి భ్రమరాంభ ఐటిఐ, వేదశ్రీ ఒకేషనల్ జూనియర్ కాలేజీ, ఋషి పబ్లిక్ స్కూల్, అలాగే పార్వతీపురం పట్టణ పరిధిలో ఉన్న విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఈగిల్ మరియు బాల్య వివాహాలు, డయల్ 112 సేవలపై అవగాహన కల్పించారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి శక్తి టీం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోందని తెలియచేస్తూ ప్రతి ఒక్క విద్యార్థిని తన యొక్క మొబైల్ ఫోన్లో శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో వారికి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పార్వతీపురం శక్తి టీం 1 ఇంచార్జ్ మరియు ఎఎస్ఐ లెంక శ్రీనివాసరావు (1154), హెడ్ కానిస్టేబుల్ యు. గురుమూర్తి, శక్తి టీం 1 పాల్గొన్నారు.

గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి : జడ్పీటీసీ

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం జడ్డంగి లో ఈ రోజు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన పోషణ్ మా కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీటీసీ జ్యోతి మాట్లాడుతూ గర్భిణీలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని,హైరిస్క్ కేసు లలోకి మీరు వెళ్ళకూడదని తెలిపారు, తెలుగుదేశం పార్టీ నాయకులు గణజాల తాతారావ్ మాట్లాడుతూ ఆరోగ్యకర సమాజమే కూటమి లక్ష్యమని,అందుకే గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం అయి శిశువు పెరిగే వరకూ అన్ని దశల్లో అంగన్వాడీల ద్వారా,హెల్త్ డిపార్ట్మెంట్ ద్వారా అన్ని చర్యలు చేపట్టడడం, మంచి పౌష్టికాహారం గర్భిణీ బాలింతలు తీసుకొనేలా వార్కి పంపిణీ చేయడం, ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం చేస్తున్నారు,దాని కనుగుణంగా తల్లులు కాబోయే మీరు వారి సూచనలు తప్పక పాటించి ఆరోగ్యమైన బిడ్డలకు జన్మనిచ్చి, మీ కుటుంబమంతా ఆనందదాయకంగా ఉండాలని కోరుకుంటున్నామని, తద్వారా ఆరోగ్యకర సమాజము ఏర్పడుతుందన్నారు. ఐసీడీఎస్ సూపెర్వైజర్ అమ్మిరాజు మాట్లాడుతూ వారి శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు,గ్రామ మహిళా పోలీస్ వీరలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీలు ప్రశాంతంగా, ఆందోళనలు లేకుండా మనస్సు ఎప్పుడూ ప్రశాంతంగా ఉంచుకోవాలన్నారు, అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వాసంశెట్టి గంగాధర్, బారంగి అనుదీప్, చెక్కా పండుబాబు, ఎలిశెట్టి అప్పన్న, కంఠపురెడ్డి వీరబాబు, పీసా వైస్ ప్రెసిడెంట్ దబ్బా దివాకర్, హెల్త్ డిపార్ట్మెంట్ హెచ్.వి-ఎన్.లక్ష్మి, ఎ.ఎన్.ఎమ్, మంజు, మహిళాపోలీస్-కె.వీరలక్ష్మి, అంగన్వాడి టీచర్స్ బి.కనకరత్నం, ఈ.జానకమ్మ,ముంగారి చిన్నమ్ములు, కె.చిన్నారి, బి.కుమారి, ఎమ్.ముసలమ్మ, ఆశావర్కర్లు జి.వసంతకుమారి, సి.హెచ్.అరుణకుమారి, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

నిర్వాసితుల సమస్యలపై గిరిజన సంఘం పోరాడుతుంది

విశాలాంధ్ర-దేవీపట్నం : నిర్వాసితుల సమస్యలపై వారి సమస్యలపై గిరిజన సంఘం ముందుండి పోరాడుతుందని గిరిజన సంఘం గౌరవ అధ్యక్షులు ఇల్లా రామిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన దేవిపట్నం మండలం పెద్ద భీంపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ-3లో నిర్వాసితుల సమస్యలపై మీటింగ్ జరిగింది. కొండ మొదలు సర్పంచ్ వేట్ల విజయ అధ్యక్షతన జరిగిన ఈ మీటింగ్‌లో వివిధ గ్రామాల నుండి వచ్చిన నిర్వాసితులు తమతమ సమస్యలను వినిపించారు. ఉద్యమాల వేదిక కన్వీనర్ మహదేవన్ ,రైతు కూలీ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్. ఘాన్సీ, ఏజెన్సీ గిరిజన సంఘం గౌరవ అధ్యక్షులు ఇల్లా రామిరెడ్డి, తదితరులు పాల్గొని నిర్వాసితుల సమస్యలు తెలుసుకున్నారు. వివిధ గ్రామాల్లో నుండి వచ్చిన నిర్వాసితులు మాట్లాడుతూ భూమికి భూమి ఇప్పటికీ ఇవ్వలేదని, అర్హతఉన్న అనేక మందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వలేదని, అనేక కాలనీలలో మంచి నీరు మరుగు దొడ్లు వీధి దీపాలు లాంటి సౌకర్యాలు సంపూర్తిగా లేవని,అనేక గ్రామాలలో ఇళ్ల నిర్మాణం సరిగా లేక స్లాబులు కారుతున్నాయని, ఈ సమస్యలు పరిష్కారం కోసం ఎన్నో అర్జీ లు ఇచ్చాము అని ఎవ్వరూ మాసమస్యలు పట్టించుకోవడం లేదని, నిర్వాసితులు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నిర్వాసితుల తోపాటు ఆయా గ్రామాల పెద్దలు తాల్లూరు వీరభద్రారెడ్డి, బడిగుంట రాజారెడ్డి, నడిపూడి గాంధిరెడ్డి, మిర్తివాడ పోసారావురెడ్డి, కుండ్ల సురేష్ రెడ్డి చదల చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ఎన్డీఏ ప్రభుత్వం గిఫ్ట్

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం జడ్డంగిలో ఈ రోజు సచివాలయ ఉద్యోగులతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు గణజాల తాతారావ్,పార్టీ శ్రేణులతో కలిసి సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమం వాణిజ్య సముదాయల వద్దకు వెళ్లి వినియోగదారులతో, వ్యాపారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా తాతారావు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఎన్డిఏ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. జీఎస్టీ తగ్గించడం వల్ల ప్రతీ వస్తువుపై రేట్లు తగ్గాయని అన్నారు. దానివల్ల దసరా, దీపావళి పండుగలకు గృహోపయోగ వస్తువులు పెద్ద ఎత్తున కొనుగోలు చేసుకుంటున్నారని మోడీ, చంద్రబాబు కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు,ప్రతీ కుటుంబానికి రూ.15000/-వరకూ ఆదా అవుతుందని, వ్యాపారులకు అమ్మకాల్లో పెరుగుదల ఉంటుందని అన్నారు. దేశవ్యాప్తంగా తక్కువ జీఎస్టీ రేట్లు వర్తిస్తున్నాయని గణజాల తాతారావ్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం తెలుగుదేశం పార్టీ నాయకులు వాసంశెట్టి గంగాధర్, బారంగి అనుదీప్, చెక్కా పండుబాబు, పీసా వైస్ ప్రెసిడెంట్ దబ్బా దివాకర్, జడ్డంగి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కంఠపురెడ్డి వీరబాబు, సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు దొర, మహిళ పోలీస్ వీరలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ నారాయణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సన్యాసిరెడ్డి, ఏఎన్ఎం మంజు తదితరులు పాల్గొన్నారు.

భారత రక్షణ రంగాన్ని అగ్రపదంలో నిలిపిన మహామేధావి అబ్దుల్ కలాం

పార్వతీపురం హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి

విశాలాంధ్ర-బెలగాం : భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా పార్వతీపురం పట్టణ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వృద్ధ మిత్ర కోఆర్డినేటర్ కొరిమి కృష్ణమూర్తి అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని వీరఘట్టం తన పూర్వ విద్యార్థులైన జిల్లా పరిషత్ హై స్కూల్ 1980 బ్యాచ్ తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆత్మీయ సమావేశాన్ని శ్రీకాకుళం శాంతినగర్ కాలనీలో ఉన్న స్వాతంత్ర సమరయోధుల స్మృతివనంలో స్తానిక పెద్దల సమక్షంలో 50 మంది వృద్ధులకు, మహిళలకు చీరలు, దుప్పట్లు, మరికొన్ని వస్తువులను హెడ్ కానిస్టేబుల్ కొరిమి కృష్ణమూర్తి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, పెద్దలు నిష్టల నరసింహారావు, పొన్నాడ రవి, శాస్త్రి, నిడు మూర్తి, తన పూర్వ విద్యార్థులు జిల్లా పరిషత్ హై స్కూల్ 1980 బ్యాచ్ పలు రంగాల్లో విధులు నిర్వహిస్తున్న మద్ది మురళి, గంటా శ్రీనివాసరావు, గడగమ్మ నాగేశ్వరరావు, లెంక చంద్రమౌళి, కె. త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

కాఫీ రైతులకు న్యాయం జరగకపోతే న్యాయ పోరాటానికి సిద్ధం

ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాజబాబు

విశాలాంధ్ర-చింతపల్లి/జీకే వీధి : కాఫీ రైతులకు న్యాయం జరగకపోతే న్యాయ పోరాటానికి సిద్ధం కావాలని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ ఛైర్మన్ మొట్టడం రాజబాబు అన్నారు. .జాతీయ రహదారి 516ఇ నిర్మాణంలో పెదవలస పంచాయతీ పరిధిలోని రంపుల, చాపరాతిపాలెం, పెదవలస గ్రామాలలో రైతుల కాఫీ తోటలకు నష్ట పరిహారాన్ని చెల్లించ కుండానే పనులు మొదలు పెట్టడంతో కాఫీ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ గత 11 రోజుల నుండి పెదవలసలో దేవరాపల్లి జంక్షన్ వద్ద దీక్ష చేస్తున్న విషయం విదితమే.కాఫీ రైతులు చేపట్టిన దీక్ష వద్ద రాజబాబు మాట్లాడుతూ భారత్ ఆదివాసీపార్టీ, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి తరుపున దీక్షకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, కాఫీ రైతులు ప్రజా పోరాటామే కాకుండా న్యాయ పోరాటానికి కూడా సిద్ధం కావాలని, రైతుల కాఫీ తోటలను ప్రభుత్వం ఏపీఎఫ్ డీసీ ద్వారా సర్వే జరిపించి నష్ట పరిహారాన్ని అంచనా వేసి, ఆ అంచనాలు ప్రకారం కాకుండా దాని కంటే తక్కువ నష్ట పరిహారం ఇవ్వడానికి అధికారులు, జాతీయ రహదారి నిర్మాణపు పనుల గుత్తేదారులు పూనుకోవడం దారుణమైన చర్య అన్నారు. ఏపీఎఫ్ డీసీ సూసించిన నష్టపరిహారానికి ప్రభుత్వం ఇస్తామంటున్న నష్ట పరిహారానికి లక్షలలో తేడా ఉందని, ఉదాహరణకు ఒక రైతుకు ఏపీఎఫ్ డీసీ 19,55,026 రూపాయలు ఇవ్వాలని సూచిస్తే అదే రైతుకు ప్రభుత్వం మాత్రం 2,40,724 రూపాయలు ఇస్తామని చెప్పడం ఎంత దారుణమని అన్నారు. కాఫీ రైతులు ఆదివాసీలు కాబట్టే ప్రభుత్వం ఇలాంటి మోసం చేస్తుందని, ఇదే రహదారికి షెడ్యూల్డ్ ప్రాంతంలో నష్టపరిహారానికి,నాన్ షెడ్యూల్ ప్రాంతంలో గల నష్ట పరిహారానికి కూడా చాలా వ్యత్యాసం ఉందని ,ఆదివాసీలంటే ప్రభుత్వానికి ఎందుకు అంతా చులకనో అర్థం కావడం లేదన్నారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలను అందలం ఎక్కిస్తున్నామని ప్రచారం చేసుకొంటున్నాయి కానీ వాస్తవానికి ఇలాంటి దగాకోరు పనులు చేస్తూంటే ఊరుకోవడానికి వీలు లేదని, ఖచ్చితంగా న్యాయ స్థానాలను ఆశ్రయించాల్సిందేనని అన్నారు., జాతీయ రహదారి నిర్మాణంలో పీసా చట్టం ప్రకారం గ్రామ సభ ఆమోదం పొందలేదని, భూబదాలయింపు నిషేధ చట్టాన్ని కూడా ఉల్లంఘించారని, ఆఖరికి ఈ రహదారి నిర్మాణం వల్ల ఆదివాసీ సమాజానికి ఒరిగేది ఏమి ఉండదన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను తీసుకుని పోవడానికి అభివృద్ధి పేరుతో ప్రభుత్వమే దోపిడీకి పాల్పడడం దారుణమైన చర్య అని దుయ్యబట్టారు.రహదారి నిర్మాణంలో నష్టపోతున్న రైతులకు న్యాయం చేయకపోతే రానున్న పార్లమెంటు శీతాకాల సమావేశాలలో భారత్ ఆదివాసీపార్టీ ఎంపీ రాజ్ కుమార్ రోత్ (రాజస్థాన్) తో పార్లమెంట్ దృష్టికి తీసుకు వెళ్తామని, రాష్ట్రపతి దృష్టికి కూడా తీసుకుని వెళ్తామని కోట్ల రూపాయల నష్టపరిహారాన్ని అధికారులు, గుత్తేదారులు అప్పనంగా మింగేస్తామంటే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కంకిపాటి శరభన్నపడాల్, కంకిపాటి శ్రీనివాస్, కంకిపాటి మోహన్ గాంధీ, లమ్మసింగి రమేష్, గడుతూరి వెంకటరమణ, రాట కన్నబాబు, జోరంగి దేవుడు, గడుతూరి రత్నాలమ్మ,, గడుతూరి వెంకటలక్ష్మీ, పాంగి మల్లేశ్వరి, మర్రి మంగరాజు లతో పాటు అధిక సంఖ్యలో కాఫీ రైతులు పాల్గొన్నారు.

సమతుల ఆహారం-సంపూర్ణ ఆరోగ్యం : సిడిపిఓ మంగమ్మ

విశాలాంధ్ర-సాలూరు : స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం గురువారం 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల ముగింపు వేడుక సిడిపిఓ కె.మంగమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. పోషణ మాసోత్సవాలు సెప్టెంబరు 17న ప్రారంభమయి అక్టోబర్ 16వ తేదీన ముగుస్తుందన్నారు. పోషకాహార మాసోత్సవాల ముఖ్య ఉద్దేశాన్ని కార్యకర్తలకు వివరించారు. సమతుల ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని తెలిపారు. శరీరానికి అవసరమైన కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు మెదలగు అన్ని పోషకాలను సరైన నిష్పత్తిలో అందించాలని చెప్పారు. పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి ఉపయోగపడుతుంది. గర్భంలోని శిశువు ఎదుగుదలకు, శిశు జననం, పెరుగుదల సమయంలో పోషకాహారం ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా మేలు చేకూర్చుతుందని వెల్లడించారు. గర్భిణీలకు, బాలింత, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని దీనిని సక్రమంగా కార్యకర్తలు లబ్ధిదారులకు అందజేస్తున్నారని తెలిపారు. బాల్యదశ సంరక్షణ మరియు విద్యాపోషణ, ఊబకాయం రాకుండా చిన్నపిల్లలలో చక్కెర, నూనె వాడకం తగ్గించడంపై అవగాహన, స్థానిక ఉత్పత్తులు, వంటకాలకు మద్దతు పోషణకు బలమైన పునాది, శిశు, చిన్నారుల ఆహారపు అలవాట్ల పద్దతులు,వారు పోషకాహారం తీసుకునేలా ప్రేరేపించడం, వారి పెరుగుదల పర్యవేక్షణ, పోషణలోప నివారణ తదితర అంశాలను వివిరించడం. సమస్యలకు చర్యలు తీసుకొనుట, డిజిటలీకరణ ద్వారా సమగ్ర పోషణకు బలమైన అడుగులు అనే పై ఐదు అంశాలపై ప్రతీ అంగన్‌వాడీ కార్యాలయంలో నెలరోజుల పాటు చర్చించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించి వంటకాలను రుచి చూడటం జరిగిందన్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టాటా ట్రస్ట్ డిపిఓ కె.సుబ్రహ్మణ్యం విచ్చేశారు. 0-6 సంవత్సరాల పిల్లల బరువులు తూచే పద్ధతి, ఎత్తులు కొలిచే పద్ధతిని అంగన్‌వాడీలకు వివరించడం జరిగిందన్నారు. అలాగే స్థానిక వైటీసీలో ఉన్న గర్భిణీలకు సీమంతం చేయడంతో పాటు వెయ్యి రోజులు సంరక్షణ కోసం వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో పర్యవేక్షకులు అనూరాధ, ధనలక్ష్మి,లక్ష్మి, తిరుపతమ్మ, హైమావతి, లీల మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

108 సేవలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-బెలగాం : 108 సేవలను వినియోగించుకోవాలని రాష్ట్ర 108 ప్రోగ్రాం మేనేజర్ మహమ్మద్ గౌష్ బాషా కోరారు. ఈ మేరకు పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో ఉన్న 108 అంబులెన్స్ లోని రికార్డులు పరికరాలు మందులను పరిశీలించారు. విధి నిర్వహణలో ఉండే 108 సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ మన్మధ నాయుడు, డివిజనల్ అధికారి గిరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యత లేని వీఆర్వోపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: విధి నిర్వహణ పట్ల చిత్తశుద్ధి లేని, సమయపాలన పాటించని వీఆర్వో పై తక్షణమే జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ,గిరిజనులకు ఇబ్బందులకు గురి చేస్తున్న డీకే పట్నం రెవిన్యూ విఆర్ఓపై శాఖ పరంగా చర్య తీసుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం నాయకులు తాడంగి సాయిబాబు, ఉర్లక నాగార్జున డిమాండ్ చేశారు. రెవిన్యూ సమస్యలు భూ సమస్యలు పరిష్కారానికి గిరిజనులు సచివాలయానికి వస్తున్నవేళ రెవెన్యూ విఆర్ఓ ఎప్పుడు కూడా అందుబాటులో ఉండడం లేదని ముఖ్యంగా సమయపాలన పాటించడం లేదని అన్నారు. ప్రభుత్వ అధికారి అయి ఉండి ప్రజలకు జవాబుదారితనంగా విధులు నిర్వహించాల్సిన రెవిన్యూ యంత్రాంగం మొండిగా ఉంటుందని, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో పనిచేసే సచివాలయ ఉద్యోగులు, రెవిన్యూ ఉద్యోగులు గిరిజనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. టోకి గ్రామానికి చెందిన గిరిజన రైతు తన సమస్యలు చెప్పుకునేందుకు గత వారం రోజులుగా సచివాలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నాడని ,అయినా వీఆర్వో దర్శనం ఇవ్వకపోవడం విచారకరమని సాయిబాబు అన్నారు. ముఖ్యంగా డీకే పట్నం, గోచక్క, డోకి శీల వంటి గిరిజన పంచాయతీలో అనేక గిరిజన సమస్యలు, భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని మండిపడ్డారు.

ఐదవ షెడ్యూల్ భూభాగమంతా ఆదివాసీలదే...

- కళ్ళకు నల్ల రిబ్బన్‌లు కట్టుకొని నిరసన
- రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 2, 13, 51 జీవోలను ఉపసంహరించుకోవాలి
- ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఎర్రవరం కన్వీనర్ చిన్నయ్యపడాల్

విశాలాంధ్ర-చింతపల్లి : ఐదవ షెడ్యూల్ లోని భూ భాగమంతా ఆదివాసీలదేనని, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పంపుడు స్టోరేజీల పేరుతో గిరిజన భూములను బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం సరికాదని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఎర్రవరం కన్వీనర్ బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. ఈ మేరకు గురువారం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఎర్రవరం బాధిత గిరిజనులతో కలిసి గ్రామంలో, ప్రధాని నరేంద్ర మోడీ గో బ్యాక్, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన, 2,13,51, జీఓలను కూటమి ప్రభుత్వం తక్షణం ఉపసంహరించు కోవాలంటూ, కళ్ళకు నల్ల రిబ్బన్‌లతో గంతలు కట్టుకొని, ప్ల కార్డులు చేత పట్టుకొని నినాదాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ భూభాగమంతా ఆదివాసీలదేనని, అయితే జీవోలు విడుదల చేసి బడా కార్పొరేట్ కంపెనీలకు అమ్మే హక్కు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. పెసా గ్రామసభ, గిరిజన సలహా మండలి ఆమోదంతో ఈ ప్రాంత భూముల పైన, చట్టాల పైన అధికారం గవర్నర్, రాష్ట్రపతులకు తప్ప పరిపాలిస్తున్న ప్రభుత్వాలకు ఏమాత్రం లేదని, 1995లో సమత స్వచ్ఛంద సంస్థ, టాటా బిర్లా కోర్టు తీర్పులో సుప్రీం కోర్టు స్పష్టమైన సూచనలు చేసిందన్నారు.గిరిజన ప్రాంతంలో ప్రభుత్వం కూడా గిరిజనేతరులుగానే భావించబడతారన్నారు. అవసరమైతే చట్టాలు అమలు చేయడం తప్ప, గిరిజన భూముల పైన, చట్టాలపైన రాష్ట్ర ప్రభుత్వానికి హక్కు లేదని సుప్రీంకోర్టు తీర్పు ఉందన్నారు. ఆ తీర్పును పక్కనపెట్టి, రాష్ట్ర ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు గిరిజన భూములను దోచుకోవడం కోసం, ఈ రకమైనటువంటి జీవోలు ఇవ్వటం గిరిజన చట్టాలు ఎంత మాత్రం ఆమోదించవని స్పష్టం చేశారు, అందుకే కళ్లకు, నల్ల రిబ్బన్‌లతో గంతలు కట్టుకొని, మా చట్టాలు కనిపించకుండా ప్రభుత్వాలు చాటు మాటున జీవోలు ఇస్తున్నారని తెలియ చేయడం కోసమే, ఈ రకమైన నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ క్రమంలో ఆదాని, నవయుగ, శ్రీ శిరిడి సాయి ఎలక్ట్రికల్ కంపెనీ లతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు వలన సుమారు 250 గ్రామాల (50 వేల మంది జనాభా), గిరిజనుల తమ భూ భాగాన్ని ఖాళీ చేయవలసి వస్తుందని, ఈ నేపథ్యంలో ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, విడుదల చేసిన జీవోలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో విజయవాడలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా రేపు జరగబోయే చలో కలెక్టరేట్ కార్యక్రమంను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కో- కన్వీనర్లు, గూడెపు రాజు, వెంకటేశ్వర్లు, కృష్ణంరాజు, గోపి, చిన్న రాజుతోపాటు బాధిత గ్రామాల గిరిజనులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

చెత్త సేకరణ వ్యవస్థను గ్రామపంచాయతీ అధికారి పరిశీలన

విశాలాంధ్ర-అడ్డతీగల : జిల్లా గ్రామపంచాయతీ అధికారి శ్రీయుతులు గురువారం ఉదయం అడ్డతీగల మండలంలోని అడ్డతీగల గ్రామపంచాయతీ పరిధిలోని వడ్రంగి వీధిని సందర్శించి చెత్త సేకరణ వ్యవస్థను పరిశీలించారు. ప్రతి ఇంటిని స్వయంగా సందర్శించిన ఆయన, తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలనే అంశంపై ప్రజలతో చర్చించారు. చెత్త వేరు చేసి క్లాప్ మిత్రులకు అందించాలని సూచించారు.అదేవిధంగా, ప్రభుత్వం నుండి ప్రతినెల ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఐవీఆర్ఎస్ కాల్స్ వస్తాయని, కాల్ వచ్చినప్పుడు 'ఒకటి' నొక్కి తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని ప్రజలకు సూచించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఎంపికైన సిఆర్పీలను ప్రజల్లో చెత్త వేరు చేసే అలవాటుపై అవగాహన కల్పించాలనే సూచన కూడా ఇచ్చారు. తద్వారా అడ్డతీగల గ్రామపంచాయతీ కార్యాలయంలో అన్ని పంచాయతీల కార్యదర్శులతో కలిసి ఈఎస్-ఎల్‌సిసి చార్జీలు, ఇంటి పన్ను వసూళ్లు మరియు పారిశుధ్యంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఓ శ్రీ కే. చంద్రశేఖర్, డిప్యూటీ ఎం.పి.డి.ఓ శ్రీ కే. రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు, అడ్డతీగల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పు, చక్కెర, నూనెలను అవసరానికి మించి వాడొద్దు

అంగన్వాడి సూపర్వైజర్ సౌజన్య

విశాలాంధ్ర-చింతపల్లి : ఉప్పు, చక్కెర, నూనె పదార్థాలను అవసరానికి మించి వాడడం వలన అనారోగ్యాల బారిన పడే ప్రమాదం లేకపోలేదని అంగన్వాడి సూపర్వైజర్ సౌజన్య అన్నారు. పోషణ మహా కార్యక్రమంలో భాగంగా తాజంగి పంచాయతి కోరుకొండ గ్రామంలో గురువారం పోషణ మహా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లల తల్లితండ్రులకు, ఇతర కుటుంబ సభ్యులకు, కిషోర్ బాలికలు, తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా పాత తరపు ఆహారపు అలవాట్లు చేసుకోవాలని అన్నారు. చిరుధాన్యాలతో పాటు, కూరగాయలు, ఆకుకూరలను ప్రతిరోజు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వంటకాలలో ఉప్పు, పంచదార, నూనెల వాడకాన్ని తగ్గించాలని, వాటి వలన అనేక అనారోగ్యాలు కారణమవుతున్నాయని అన్నారు. ఉప్పు ,చక్కెర నూనె లను అవసరమైన దానికన్నా ఎక్కువ ఉపయోగించడం వలన రక్తపోటు, గుండెకి సంబంధించిన అనారోగ్యాలు, మధుమేహం, మూత్రపిండాలకు (కిడ్నీలకు) సంబంధించిన వ్యాధులు, రావడానికి అవకాశం ఉందని కాబట్టి వాటి వినియోగం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు., ఈ కార్యక్రమంలో కూటమి పార్టీలకు చెందిన నాయకులు ఆంద్రాబు లక్ష్మణ్, పురుషోత్తం, పాంగి రాము, బిజెపి నాయకుడు బోనంగి బాలయ్య పడాల్, వార్డు మెంబర్లు కీముడు కాసులమ్మ, మినుముల శ్యాం సుందర్, సిరగం సుశాంత్, గేమ్మెలి ప్రశాంత్, బోనంగి లింగమూర్తి, మహిళా సంరక్షణ అధికారిని అనూహ్య, అ%శీ%గన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : జన విజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈనెల 18 అక్టోబర్ 2025లో జరిగే పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు టేలెంట్ పరీక్షలకు 8వ, 10వ తరగతి విద్యార్థులు అందరు పరీక్షలు వ్రాసే అవకాశం ఉంటుందని అల్లూరి జిల్లా -2 ప్రధాన కార్యదర్శి పి. కన్నారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అందులో భాగంగానే గురువారం మండలంలోని ఏహెచ్ఎస్. సున్నం వారిగూడెం కు 80 చెకుముకి సైన్స్ సంబరాలు పేపర్లు, ఏ జి హెచ్ ఎస్ సోములగూడెం కు, 70 ప్రశ్న పత్రాలు, కేజీవి. రేఖ పల్లి 80 పేపర్లు, జెడ్ పి హెచ్ ఎస్. వి. ఆర్. పురం పాఠశాలకు 100 పేపర్లు పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో యు. టి. ఎఫ్. జిల్లా కార్యదర్శి ఎస్. నాగేశ్వరావు, మండల యు. టి. ఎఫ్. అధ్యక్షులు వి.వి.చారి పాల్గొన్నారు.

ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ జరగాలి

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : జిల్లా పంచాయితీ అధికారి కెపి చంద్రశేఖర్ గురువారం రాజవొమ్మంగి సచివాలయంలో పంచాయితీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ జరగాలని,అలాగే తడి చెత్త,పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని తెలిపారు,అనంతరం ఇంటిపన్ను, ఇఐఎస్ఎల్ పేమెంట్స్ కోసం రివ్యూ నిర్వహించారు,ఆయన గంగవరం,అడ్డతీగల మండలాల్లో పర్యటించినట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ కె విజయకుమార్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం

విశాలాంధ్ర-అడ్డతీగల : అడ్డతీగల మండలం పెద్ద మునిగడ్డ గ్రామంలో ఘనంగా ఆహార దినోత్సవం ఆదివాసి చైతన్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు గ్రామంలో గిరిజనులందరికి ఆహారం పట్ల గిరిజన సంప్రదాయాల పట్ల గిరిజన సాంస్కృతి కోడి వ్యవసాయం ఆహార నిల్వలు గురించి తెలియజేశారు అలాగే ప్రపంచం మొత్తంలో ప్రపంచ ఆహార దినోత్సవం అక్టోబర్ 16న జరుపుకుంటారని ప్రపంచ ఆహార దినోత్సవం ప్రాముఖ్యతను గిరిజనులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్దమ్మను వెంకట గిరిజనులతో పాటు ఆశ వర్కర్ స్కూల్ టీచర్ పిల్లలు పాల్గొన్నారు అని ఆదివాసి చైతన్య సంఘం యొక్క పాపులర్ కోఆర్డినేటర్ బి భవాని, వి సరస్వతి తెలిపారు.

సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్

విశాలాంధ్ర-చింతపల్లి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమం వ్యాపారులకు, వినియోగదారులకు వరమని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు అన్నారు. కార్యక్రమంలో భాగంగా గురువారం చింతపల్లి మండల కేంద్రంలో ఐటీడీపీ అధ్యక్షుడు వరికోటి మహేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా నిత్యావసర సరుకులు ధరలు తగ్గిన విషయం ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ పాడేరు నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ చిన్న కాసింవల్లి, చౌడుపల్లి గ్రామ కమిటి అధ్యక్షుడు మధు, వ్యాపారులు, వినియోగదారులు పాల్గొన్నారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టులపై ప్రభుత్వం కపట నాటకం ఆపాలి

విశాలాంధ్ర-అరకులోయ : హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం కపట నాటకాలను ఇ ప్పటికైనా ఆపాలని హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ ప్రతినిధులు, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ప్రభుత్వానికి సూచించారు. అల్లూరు జిల్లా మన్య ప్రాంతంలో చింతపల్లి, హుకుంపేట, అరకు లోయ, అనంతగిరి తదితర మండలాల్లో హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణాలకు బడా కంపెనీలైన నవయుగ, ఆదా నీ, శిరిడి సాయి ఎలక్ట్రికల్ తో ఒప్పందాలు కుదుర్చుకొని రాష్ట్ర ప్రభుత్వం 2,13,51 జీవోలు జారీ చేసిందని వారు విచారం వ్యక్తం చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణాలపై అల్లూరు జిల్లా ఆదివాసీ ప్రాంతాలలో నిరసన సెగలు ఉవ్వెత్తున ఎగిసిపడుతుండడం, ఆందోళన కార్యక్రమాలు ఉధృతం అవుతుండడం తో ప్రభుత్వానికి ఏమి చేయాలో ఏమి చెప్పాలో తెలియక కపట నాటకాలు ఆడుతూ ఆదివాసి అమాయక ప్రజలను మోసం చేయాలని చూస్తుందని హైడ్రోపవర్ ప్రాజెక్టు వ్యతిరేక కమిటీ ప్రతినిధులు, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. హైడ్రో ప్రాజెక్ట్ నిర్మాణాల కోసం ప్రభుత్వం జారీ చేసిన 2,13,51 జీవోలు రద్దు చేసెంతవరకు పోరాటం ఆగదని అలు పెరగని నిద్రలేని ఉద్యమాలతో ప్రభుత్వ కళ్ళు తెరిపిస్తామని వారు హెచ్చరించారు. హైడ్రో ప్రవర్ ప్రాజెక్టు నిర్మాణాల జీవోలను రద్దు చేయాలన్న డిమాండ్తో ఈ నెల 17వ తేదీన శు క్రవారం చలో పాడేరు కార్యక్రమాన్ని తలపెట్టామని, ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి వేలాది సంఖ్యలో ఆదివాసీ ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. లోతేరు, ఆదారి గ్రామాల హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ కిలోనబో అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణాల వలన జరిగే దుష్పరిమానాలను సంపూర్ణంగా వివరించారు. ఆదివాసీల ఐక్యమత్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలో కుయుక్తులను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పూజారి త్రినాథ్, పిసా కమిటీ సభ్యులు భీమ, హైడ్రో వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు రామచందర్, అప్పలస్వామి, త్రినాథ్, స్వాభి మంగళయ్య, ఆనంద్ శోభన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యావంతులుగా వస్తారనుకుంటే విగతజీవులుగా వస్తున్నారు

- గిరిజన విద్యార్థుల మరణాలు అన్నీ ప్రభుత్వ హత్యలే...
- మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర ఆరోపణ

విశాలాంధ్ర-సాలూరు : రాష్ట్రంలో గిరిజన విద్యావ్యవస్థ మొద్దు నిద్రలో ఉందని గిరిజన సంక్షేమం అటకెక్కిందని మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర ఎద్దేవా చేశారు.గురువారం తన క్యాంప్ కార్యాలయం లో పట్టణ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖామంత్రి సొంత జిల్లాలో 11మంది గిరిజన విద్యార్థులు మరణిస్తే మంత్రికి చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం శోచనీయమన్నారు.మంత్రిగా తొలి సంతకం ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎమ్ ల నియామకం చేపట్టేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పిన హామీ నేటికీ అమలకు నోచుకోకపోవ దానికి గల కారణాలను తెలియజేయాలని డిమాండ్ చేశారు.గిరిజన విద్యార్థుల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతుందన్నారు. గిరిజన తల్లిదండ్రులు తమ పిల్లలు విద్యావంతులగా వస్తారని గంపెడు ఆశతో గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో చేర్పిస్తే విగతజీవులగా వస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం చేతగాని తనం వలనే గిరిజన విద్యార్థులు మరణిస్తున్నారని దుయ్యబట్టారు. అలాగే వైకాపా హయాంలో పేద విద్యార్థులకు లబ్ధి చేకూర్చేందుకు మెడికల్ కళాశాలలను నిర్మిస్తే నేడు ఆ కళాశాలలను ప్రైవేటు వ్యక్తుల చేతికి ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని దీనిని రాష్ట్ర ప్రజలంతా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ చేయాలని కేడర్ కి వైకాపా అధినాయకత్వం పిలుపునిచ్చిందన్నారు. పరిపాలనలో కూటమి సర్కార్ విఫలం చెందిందని ప్రజలంతా వైస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనను బలంగా కోరుకుంటున్నారన్నారు. వచ్చే ఎన్నికలలో వైకాపా ఘన విజయం సాధించేందుకు వీలుగా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని నాయకులకు సూచించారు. ఈకార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వంగపండు అప్పలనాయుడు, కౌన్సిలర్లు గిరిరఘు,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విజయ్‌చంద్ర ఆధ్వర్యంలో పెద్దఎత్తున బిటి, సీసీరోడ్ల నిర్మాణం

టీడీపీ మండలకార్యదర్శి, రౌతు వేణుగోపాలనాయుడు

విశాలాంధ్ర-సీతానగరం: టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గడచిన 16 నెలల కాలవ్యవధిలో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో నియోజకవర్గంతోపాటు సీతానగరం మండలంలో గణనీయ అభివృద్ధి చేసినట్లు మండలటిడిపి ప్రధాన కార్యదర్శి, పార్వతీపురంఏఎంసి వైస్ చైర్మన్ రౌతు వేణుగోపాలనాయుడు తెలిపారు. ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ సీతానగరం మండలంలో సుమారు 15కోట్ల రూపాయలతో మొదటి విడతగా సుమిత్రాపురంబి వల్లరగుడబ, నిడగల్లుబి జగన్నాధపురం, గెద్దలుప్పి బికొత్తవలస గ్రామాలమధ్యన మూడు బిటిరోడ్లనిర్మాణంలో ఎమ్మెల్యే విజయ్ చంద్రకృషి మరువలేనిదన్నారు. ఎన్నోఏళ్లగా పరిష్కారంకానీ ఈరహదారి సమస్యలను ఆయనచొరవతో పరిష్కారం జరిగినట్లు తెలిపారు. దీంతోపాటు గడచిన ఏడాదికాలంలో మండలంలోని 35 గ్రామపంచాయతీల్లో పెద్దఎత్తున సిసి రోడ్లను కూడా నిర్మించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. దీంతోపాటు ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రత్యేకశ్రద్ధతో ఇటీవల మరో 13కోట్ల రూపాయల నిధులును మంజూరు చేయగా, ఈ నిధులతో చినబోగిలిబిబక్కుపేట, జోగంపేట బిపాపమ్మ వలస గ్రామాలమధ్య బిటిరోడ్ల నిర్మాణం త్వరలోనే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దీంతోపాటు ఎమ్మెల్యే ప్రత్యేకశ్రద్ధ తీసుకోవడంతో సీతానగరం వంతెన పనులు కూడా శరవేగముగా పూర్తికావడంతో ఈ నెలలోనే వంతెన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం ఉందన్నారు. నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధిచేయడంలోను, నాయకులకు కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండడంలో విజయ్ చంద్ర ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు ఆయన పార్టీ కార్యాలయం వద్ద ప్రజాదర్బార్ నిర్వ హిస్తూ ప్రజాసమస్యలను పరిష్క రించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి తనప్రధాన అజెండాగా చేసుకొని దానికోసం నిరంతరం కృషిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్, జిల్లా మంత్రులు, ఇతర మంత్రుల సహాయ సహకారాలతో నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. పార్వతీపురం నియోజకవర్గంను మోడల్ నియోజకవర్గముగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే చేస్తున్నకృషిని నాయకులంతా కొనియాడు తున్నట్లు తెలిపారు. మండలంలోని పలుగ్రామాలకు బీటీరోడ్లు సిసి రోడ్లు, మౌలిక సదుపాయాలు పెద్ద ఎత్తున నిర్మాణం చేయడంలో కీలక పాత్ర పోషించిన ఎమ్మెల్యే విజయ్ చంద్రకు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

జాయింట్ కలెక్టర్ డా.అభిషేక్ గౌడ్‌కు ఘన వీడ్కోలు

అంకితభావంతో విధులు నిర్వహించి మెరుగైన పాలన అందించారు : వక్తలు

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : అల్లూరి సీతారామరాజు కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ్‌కు హృదయపూర్వక వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం ఆయన సేవలను కొనియాడింది. కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్‌గా ఒక సంవత్సరం, పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా ఏడు నెలలు రెండు పదవులను ఒకేసారి నిర్వహించిన డాక్టర్ అభిషేక్ గౌడ్ అనుభవం భవిష్యత్తులో ప్రజలకు మరింత సమర్థవంతమైన పాలన అందించడానికి ఉపయోగపడు తుందఅన్నారు. నర్సీపట్నం నియోజకవర్గం, కోటవురట్ల మండలంలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన 89మంది పిల్లల ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడానికి ఆయన అహోరాత్రులు అంకితభావంతో యుద్ధ ప్రాతిపదికన కృషి చేశారని గుర్తు చేశారు. ఇటువంటి సమర్థవంతమైన అధికారులను జిల్లాకు కేటాయించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పర్యటనలు, అరుకు చలి ఉత్సవం, 108 సూర్య నమస్కారాలు వంటి పెద్ద కార్యక్రమాలను జాయింట్ కలెక్టర్ సహకారంతో విజయవంతం చేయగలిగామని అన్నారు. జిల్లాకు తలమానికమైన కాఫీ పంటకు బెర్రీ బోరర్ అనే తెగులు సోకినప్పుడు నష్ట నివారణ చర్యలు చేపట్టడానికి విశేష కృషి చేశారని కొనియాడారు. మంచి అభ్యాసకుడు, సమర్థవంతమైన పనితీరు గల వారితో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ మాట్లాడుతూ, జాయింట్ కలెక్టర్ గొప్ప మార్గదర్శకత్వం మరియు అపారమైన సహాయం అందించారని కొనియాడారు. అసిస్టెంట్ కలెక్టర్ కే.సాహిత్ మాట్లాడుతూ సీనియార్టీతో సంబంధం లేకుండా స్నేహపూర్వక వాతావరణంలో జాయింట్ కలెక్టర్ వారితో పనిచేయడం ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగంతో కలిసి పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని, ఆకాంక్ష జిల్లా అయిన అల్లూరి సీతారామరాజు జిల్లాలో పనిచేయడం వల్ల చాలా నేర్చుకున్నానని అన్నారు. పాలనాపరంగా సహాయ సహకారాలు అందించిన జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా అధికారులు జాయింట్ కలెక్టర్‌ను శాలువాతో సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, పాడేరు ఐటీడీఏ సిబ్బంది మరియు పలు మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

రెండో వార్డులో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పార్వతీపురం : ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే విజయ్ చంద్ర సూచనలతో లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు టిడిపి నాయకులు బార్నాల సీతారాం తెలిపారు. ఆయనతోపాటు బార్నాల దివాకర్, తాడ్డి శంకర్,పవన్ కుమార్, అనిల్, నవీన్, నరేష్, రామలక్ష్మి, సెక్రటరీ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ మద్యాన్ని గుర్తించే యాప్ ఏర్పాటు : ఏపీ ఎక్సైజ్ శాఖ

- ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్
- వివరాలను వెల్లడించిన చింతూరు డివిజన్ ఎక్సైజ్ విజయలక్ష్మి

విశాలాంధ్ర-ఎటపాక : ఏపీ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నకిలీ మద్యం గుర్తించడం ఎలా అనే విధానాన్ని ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ఏర్పాటు చేసింది, ఈ యాప్ ద్వారా ప్రజలు మద్యం బాటిల్ పై ఉన్న క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయడం వలన మద్యం బాటిల్ ఎక్కడ తయారైంది, మద్యం బాటిల్ యొక్క ధర ఎంత, మద్యం బాటిల్ నకిలీ మద్యం లేక ప్రభుత్వ ఆదేశాలతో తయారుచేసిన మద్యమ అనేది తెలుస్తుంది అనే విషయాన్ని మద్యం ప్రియులకు తెలియజేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకొని వచ్చింది, ఈ యాప్ లో ప్లే స్టోర్ లో ఏపీ ఎక్సైజ్ యాప్ అని డౌన్లోడ్ చేసుకొని, క్యూఆర్ కోడ్ ఉన్న మందు సీసా పై స్కాన్ చేస్తే మద్యానికి సంబంధించిన పూర్తి వివరాలు వచ్చినట్లయితే ఆ మద్యం ప్రభుత్వ ఆదేశాలతో తయారుచేసిన మద్యంగా భావించవచ్చని, క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే ఎర్రని చూపిస్తే ఆ మద్యం నకిలీ మద్యం గా పరిగణలోకి వస్తుందని అట్టి మద్యంపై సంబంధిత ఎక్సైజ్ శాఖ వారికి సమాచారం అందించిన వెంటనే వారు స్పందించి ఏ మద్యం దుకాణం నుంచి ఈ మద్య క్రయవిక్రయాలు జరుపుతున్నారు ఆ షాపుపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ వారు ఒక టోల్ ఫ్రీ నెంబర్ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని 14405 ఆ నెంబర్కు కాల్ చేసి సమాచారాన్ని మద్యం అమ్మిన షాపుపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సమాచారం ఇచ్చిన వారి వివరాలను ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుందని ,చింతూరు డివిజన్ ఎక్సైజ్ సీఐ విజయలక్ష్మి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

సత్యసాయి భక్తుల శ్రమదానం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండల కేంద్రంలో గల సత్యసాయి బాబా భజన మండలి సభ్యులు తమ ఔన్నాత్యాన్ని చాటుకున్నారు. స్వచ్చత లో దివ్యత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం సత్యసాయి బాబా ప్రశాంతి మందిరానికి అనుకోని ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న వివిధ రకాల పిచ్చి మొక్కలను తొలగించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసే కార్యక్రమం చేయడం జరిగిందని సత్యసాయి భజన మండలి కన్వీనర్ కోలక నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో 13మంది సాయి సేవాదల్ సభ్యులు పాల్గొనడం జరిగిందని అయన తెలియజేసారు.

మద్యాహ్న భోజన కార్మికులకు 5 నెలల పెండింగ్ వేతనాలు పెంచాలి

సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-అనంతగిరి : గురువారం అనంతగిరి మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మోస్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు 5నెలల పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో మధ్యాహ్న భోజన సంఘం నాయకులు దూరు నాగేశ్వరరావు సోమెల రాంబాబు గిరిజన సంఘం నాయకులు సోమెల నాగులు డి క్రిష్ణవేణి టీ రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

హైడ్రోపవర్ ప్రోజెక్టు రద్దు చేయాలంటూ నిరసన

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : హైడ్రో పవర్ ప్రాజెక్టు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సాగర పంచాయతీ అ డప వలస గ్రామంలో నరేంద్ర మోదీ గో బేక్ అంటూ నినాదాలు చేస్తూ కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సూర్యనారాయణ మాట్లాడుతూ హైడ్రో పవర్ ప్రాజెక్టు వల్ల మన్యంలో అనేక అనర్ధాలు జరుగుతాయని చెప్పారు. వన్యప్రాణాలతోపాటు మనుషులకు పైన కూడా ముప్పు ఉంటుందని చెప్పారు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో తీవ్ర ఆందోళన చేయక తప్పదనే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నూకరాజు, ప్రసాద్, రవీంద్ర, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నేడే విద్యుత్ అంతరాయం...

- విద్యుత్ అంతరాయానికి ప్రజల సహకరించాలి
- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి వెంకట రమణ

విశాలాంధ్ర-ఎటపాక : ఎటపాక విద్యుత్ సబ్ స్టేషన్ రాజుపేట ఫీడర్ కు సంబంధించిన లెవన్ కేవీ విద్యుత్ లైన్‌లో ఉన్న చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఎటపాక, రాజుపేట, మేడువాయి బుజ్జిగొప్ప, గంగవరం, చెన్నంపేట, చింతల గూడెం, సీతంపేట, గుండువారిగూడెం, పిచ్చుకల పాడు, చదలవాడ గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడు తుందని కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి సహకరించగలరని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వెంకటరమణ రంపచోడవరం వారు ప్రకటనలో తెలిపారు.

రవాణా శాఖ ఆధ్వర్యంలో జీఎస్టీపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-రంపచోడవరం : రంపచోడవరం రవాణా శాఖ ఆధ్వర్యంలో "సూపర్ జీ ఎస్ టీ సూపర్ సేవింగ్" పేరుతో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో రాజేష్ పాల్గొని ప్రజలకు జీఎస్టీ తగ్గింపుతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. స్థానిక షోరూమ్ డీలర్లు సంయుక్తంగా మోటారు సైకిళ్లు, కార్లతో బైక్ అండ్ కార్ ర్యాలీ నిర్వహించారు. వాహనాలపై భారీగా జీఎస్టీ తగ్గడం వినియోగదారులకు అనుకూలంగా ఉందని, దీని వల్ల వాహనాల ధరలు మరింత అందుబాటులోకి వస్తాయని అంటూ అధికారులు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జీఎస్టీ విధానంపై అవగాహన పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమంలో షోరూం డీలర్స్ యువత భారీ ఎత్తున పాల్గొన్నారు.

మెరుగైన ఆరోగ్య సూత్రాలు తెలియజేసి అవగాహన కల్పించాలి

ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ జగన్‌మోహన్

విశాలాంధ్ర-బెలగాం : ప్రతీ విద్యార్థి ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా అడిగి తెలుసుకోవా లని జిల్లా ఆర్.బి.ఎస్.కె అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. రావికోన గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ముందుగా సిక్ రూం, సిక్ రిజిస్టర్ తనిఖీ చేశారు. అక్కడ జ్వర లక్షణాలతో ఉన్న విద్యార్థి ఆరోగ్య స్తితి, అందజేస్తున్న చికిత్సా వివరాలపై సిబ్బందిని ఆరా తీశారు. పూర్తిగా కోలుకునే వరకు నిశితంగా పర్యవేక్షణ చేయాలని వార్డెన్, వైద్య సిబ్బందిని ఆదేశించారు. సిక్ రిజిస్టర్ లో అనారోగ్య సమస్యలు, ప్రారంభ, కోలుకునే తారీఖు, చికిత్స వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది విద్యార్థులకు నిర్వహించిన హెల్త్ స్క్రీనింగ్ వివరాలు రికార్డులో పరిశీలించారు. రోగ లక్షణాలు గుర్తించినవారికి ఖచ్చితంగా నిర్ధారణ జరిపి చికిత్స వెంటనే అందజేయాలని అన్నారు. ఏ చిన్న ప్రమాదకర స్థితిని గుర్తించినా తక్షణమే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. వైద్య సిబ్బంది ప్రతీవారం విధిగా వసతి గృహాలను సందర్శించి హెల్త్ స్క్రీనింగ్ జరపాలని, మెరుగైన ఆరోగ్య సూత్రాలు తెలియజేసి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను విద్యార్థులకు వేయించి, పలు ఆరోగ్య అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆరోగ్యానికి పరిశుభ్రత ప్రధానమని, అలాగే రోగ నిరోధకశక్తి వృద్ధి చెందాలని, ఆహారం బాగా తీసుకోవాలని, కాచి చల్లార్చిన లేదా పరిశుభ్రమైన నీరు తప్పనిసరియని తెలియజేశారు. సిబ్బంది సమన్వయ లోపం లేకుండా విద్యార్థుల ఆరోగ్యంపై పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాలు కె. సింహన్న దొర, సూపర్వైజర్ జయగౌడ్, వార్డెన్ గౌరీశంకర్, వైద్య సిబ్బంది ఊర్వశి, భారతి తదితరులు పాల్గొన్నారు.

హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వద్దు

పైనంపాడు వేంగడ పోరాట కమిటీ డిమాండ్

విశాలాంధ్ర-అనంతగిరి : అనంతగిరి మండలం వేంగడ పైనంపాడు గ్రామాలలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక కమిటీ జిల్లా కో కన్వీనర్ శివేరి కొండలరావు. మాజీ వైస్ ఎమ్ పి పి. సీదరి.గుండన్న. గ్రామాలలో పర్యటన చేశారు. ఈ సందర్భంగా కొండలరావు గుండన్న మాట్లాడుతూ చిట్టం పాడు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ సంబంధించి. బూర్గ. బస్కి వాలాసి. పైనంపాడు. వేంగడ. లంగుపర్తి. పెద్దబిడ్డ. టోకురు. పంచాయతీ గ్రామాలు. ప్రాజెక్ట్ వలన జల సమాధి. అవుతున్నాయి. భూములు. అడవి. కాఫీ. మిర్యాలు. తోటలు. జల సమాధి అవుతుంది.ప్రభుత్వం. నవయుగ కంపిని వాళ్లకు. ఇచ్చిన అనుమతులను. తక్షణమే రద్దు చెయ్యాలి. పుట్టు పూర్వం నుండి ఇక్కడే జీవనం జీవిస్తునాం. నవయుగ కంపెనీ వారికి మా భూములు. అడవి. తోటలు అప్పజేపీ జల సమాధి చెయ్యడం. చాలా దారుణం. కావున. ప్రభుత్వం వెంటనే జీఓ 2.13.51.నెంబర్లు అనుమతులను. తక్షణమే రద్దు చెయ్యాలని. డిమాండ్ చేశారు. రేపు జరుగుతున్న. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట ధర్నా కు. ప్రతి ఒక్కరు. పాల్గొనాలని. జయప్రదం చెయ్యాలని కొండలరావు శ్రీ దరి గుండన్న.కోరారు ఈ కార్యక్రమంలో పేసా కమిటీ వార్డ్ మెంబర్స్ మాదెల. రాము. సప్పి సింహాద్రి. పి శంకర్. పైనంపాడు వైఎస్ సర్పంచ్ తమన్న. ప్రజలు పాల్గొన్నారు.

ముడుపుల పూజలకు తరలివచ్చిన భక్తజనం

విశాలాంధ్ర-సీతానగరం : మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామిఆలయంలో గురువారం జరిగిన ముడుపుల పూజలకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి ముడుపుల పూజలను చేసినట్లు ఆలయ ప్రధానఅర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు, పీసపాటి రామానుజాచార్యులు తెలిపారు. పాత భక్తులతోపాటు కొత్తగా 6వందలమంది భక్తులు వివిధ మండలాల నుండి తరలి వచ్చి ముడుపులను కట్టి పూజలు నిర్వహించారు. భక్తులుతెచ్చిన వివిధరకాల పూలదండలు, తులసి మాలలు, పలు రకాలపూలతో స్వామివారిని ఘనంగా అలంకరించారు. భక్తులు 27సార్లు ఆలయంచుట్టూ ముడుపులు పట్టుకొని ఓంనమోశ్రీలక్ష్మీనరసింహస్వామి శ్లోకం చదువుతూ ప్రదక్షిణలను చేశారు. స్వామివారికి పూజలుచేసి,తీర్థప్రసాదాలు స్వీకరించి తరలివెళ్తున్నారు. 9వారాల పాటు ముడుపుల పూజలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం జరిగిన ముడుపుల పూజలలో ఆలయధర్మకర్త చెలికాని వెంకటగోపాలకృష్ణ భారతి దంపతులు, భక్తజనం పెద్దఎత్తున పాల్గొన్నారు. ఆలయ ప్రధానఅర్చకులతో పాటు పవన్ ఆచార్యులు, మురారి, మనోజ్ ఆచార్యులు, కిరీటి, ప్రసాద్, కృష్ణమోహన్ ఆచార్యులు ఉదయకృష్ణలు దగ్గరుండి పూజలను చేశారు.

రెండో రోజు కొనసాగిన ఉల్లాస్ శిక్షణ

విశాలాంధ్ర-సీతానగరం : ఉల్లాస్ అక్షర ఆంధ్ర లక్ష్యాలను నెరవేర్చి అందరి వయోజనులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దడంలో విద్యావాలంటీర్లు కీలకపాత్ర పోషించాలని ఎంపిడిఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, వెలుగుఏపీఎం కె.భారతిలు పిలుపునిచ్చారు. స్థానికఎంపిడిఓ కార్యాలయంలలో రెండో రోజు గురువారం నాడు శిక్షణకార్యక్రమాన్ని నిర్వహించారు. వారికి పుస్తకాలు పంపిణీ చేసారు. ఎంపిడిఓ ప్రసాద్,వెలుగు ఏపీఎం భారతిలు మాట్లాడుతూ గ్రామాల్లో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ అక్షర ఆంధ్రలక్ష్యాలను నెరవేర్చడంలో వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలన్నారు. ఈనెల 27 నుండి మీకు మ్యాపింగ్ చేయబడిన నిరక్షరాస్యులను వందరోజులలో అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం భారతి, ఉపాధి హామీ పథకం సహాయ ప్రోగ్రాం అధికారి బాలకృష్ణ, వెలుగు సీసీలు ప్రసాద్, సత్యంనాయుడు, ఆనందరావు, వసంత నాయుడు, మోహనరావులతో పాటు వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆన్లైన్ అప్పు... ప్రాణానికి ముప్పు : సీఐ వరప్రసాద్

విశాలాంధ్ర-చింతపల్లి/జీకే వీధి : ఆన్లైన్ అప్పు ప్రాణానికి ముప్పు అని జీకే వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ అన్నారు. గురువారం జీకే వీధి మండల కేంద్రంలోని వారపు సంతలో సైబర్ క్రైమ్ పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ సబ్ ఇన్స్పెక్టర్ కే సురేష్, పోలీసు సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్, ఆన్లైన్ అప్పు, మత్తు పదార్థాల వినియోగం జీవితాలకు ముప్పు అన్నారు. విద్యార్థి దశలో విద్య పట్ల శ్రద్ధ వహించాలన్నారు. విద్య ద్వారానే భవిష్యత్తు బంగారుమయం చేసుకోవచ్చన్నారు. యువత దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి తదితర మత్తు పదార్థాల జోలికి పోరాదన్నారు. చరవాణి, అంతర్జాలం యొక్క ఆవశ్యకతను తెలుసుకొని వాటి ద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్, మత్తు పదార్థాల వినియోగం, ఆన్లైన్ అప్పు తదితర వాటి నియంత్రణకై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్, సివిల్ పోలీసులతో పాటు అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థుల పట్ల ప్రభుత్వం అలసత్వం తగదు

- 188 మంది విద్యార్థులలో 36 మందికే మంచాలు ఉన్నాయి
- పాఠశాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

విశాలాంధ్ర-సాలూరు : మామిడిపల్లిలో ఉన్న గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అవస్థల నడుమ విద్యను కొనసాగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గేదెల రామకృష్ణ అన్నారు.గురువారం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మామిడిపల్లి ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. తొలుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారంతో మాట్లాడారు.ఈనెల12 వ తేదీన కెజిహెచ్ లో చికిత్స పొందుతూ మరణించిన తాడంగి పల్లవి గూర్చి అడిగి తెలుసుకుని విచారం వ్యక్తం చేశారు.అనంతరం పాఠశాలలో మౌళికవసతులను పరిశీలించారు.విద్యార్థులు నిద్దురపోయే స్థలాన్ని చూసి విస్తుపోయారు.188 మంది విద్యార్థులు పాఠశాలలో విద్యను అభ్యసిస్తుండగా కేవలం 36 మందికి సరిపడే విధంగా బెడ్స్ ఉన్నాయని తెలుసుకొని నివ్వెరపోయారు.గిరిజన విద్యార్థుల పట్ల మరీ ఇంత నిర్లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహరించడం బాధాకరమన్నారు.మిగిలినవారు బెంచీలపైన మరియు నేలపైన పడుకుంటారని తెలుసుకొని ఆశ్చర్యానికి లోనయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవలగిరిజన విద్యార్థుల మరణాలు, జ్వరాలతో బాధపడుతుండటం, ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న పరిస్థితులు చూస్తుంటే ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. నిద్రపోయేందుకు మంచాలు లేకపోవడం బాధాకరమన్నారు. జిల్లా కలెక్టర్‌ని కలిసి సమస్యను తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పట్టణ పార్టీ అధ్యక్షుడు సిగడాపు బంగారయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఒంటి బుచ్చయ్య తదితరులు ఉన్నారు.

పలువురిపై బైండోవర్ కేసులు నమోదు

విశాలాంధ్ర-సీతానగరం : మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద అక్రమ మద్యం కేసుల్లో పట్టుబడిన 11 మంది ముద్దాయిలను బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ పద్మావతి తెలిపారు.సంవత్సరం కాలంలో మరలా అక్రమ మద్యం కేసుల్లో పట్టుబడిన యెడల ఒక లక్ష రూపాయలు జరిమానాతోపాటు ఒక సంవత్సరం జైలు శిక్ష విధించబడునని తెలిపారు. తెలిపినారు. ప్రైవేట్ ఏ4మద్యం షాప్ యజమానులకు చట్టంలో గల నియమ నిబంధనలను పాటించాలని, మద్యాన్ని ఎం ఆర్ పి ధరలకే విక్రయించాలని, సదరు మద్యం సీసాలను ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా స్కాన్ చేసి అమ్మకాలు జరపాలని చెప్పారు.ఎక్కడైనా గొలుసు దుకాణాలు గాని,ఇతర రాష్ట్రాలకి చెందిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ గాని,నాటు సారాయి గాని అమ్మకాలు జరిపినచో కఠిన చర్యలు తీసుకోబడునని మరియు టోల్ ఫ్రీ నెంబర్ 14405 కి లేదా 9440902373 నెంబరుకి తెలియపరచాలని తెలిపారు.

ధాన్యం కొనుగోలుకు అధికారులు సన్నద్ధత కావాలి

జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో 2025-26 ఖరీఫ్ సీజనులో ధాన్యం కొనుగోలుకు ఇప్పటినుంచే సన్నద్ధత కావాలని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో ధాన్యం కొనుగోళ్ల సంసిద్ధతపై మండల తహశీల్దార్లు, వ్యవసాయాధికారులు, గ్రామ వ్యవసాయాధికారు లతో జేసీ గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజనులో రైతుల నుంచి 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ అంచనాగా నిర్ణయించామని అన్నారు. ఇందుకు అధికారులు సన్నద్ధం కావాలని ఆదేశించారు. ధాన్యం సేకరణకు అవసర మైన రవాణా, హమాలీలు, గోనె సంచులను ముందుగా అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. గత సీజనులోని తలెత్తిన లోటుపాట్లను అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, పీపీసీల పనితీరుపై ఆరా తీశారు. గత అనుభవాలు దృష్ట్యా, గతంలో తలెత్తే సమస్యలు మరలా పునరావృతం కాకుండా ఇప్పటినుంచే పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. మరో రెండు, మూడు రోజుల్లో పీపీసీల జాబితా సిద్ధం కానుందని, త్వరలో పీపీసీలను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. కావున రైతు సేవా కేంద్రాల్లో షెడ్యూలింగ్ ఏర్పాట్లు సంసిద్ధం చేసుకోవాలని తెలిపారు. నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, 17శాతంలోపు తేమ ఉండేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సాధారణ రకానికి క్వింటాకు రూ. 2.369/-లు, గ్రేడ్-ఏ రకానికి రూ. 2,389/-లుగా ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఏ ఒక్క రైతుకీ ఎటువంటి సమస్య లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం సేకరణ కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా రైస్ మిల్లులకు తరలించాలని, ధాన్యం సేకరణలో రైతులు, మిల్లర్లు, రవాణా పరమైన ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులు చూడాలన్నారు. ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీచేసిందని, కావున పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని జేసీ ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది ఉండరాదని, ముందస్తు ప్రణాళికతో ధాన్యం సేకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేలా దిశా నిర్దేశం చేశారు. రెవెన్యూ, పౌర సరఫరాలు, మార్క్ ఫెడ్, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జేసీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ ఆర్.దిలీప్ చక్రవర్తి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ అధికారి కె.శ్రీనివాసు, డిఆర్డిఏ పీడీ ఎం.సుధారాణి, తహసీల్దార్లు, ఎంఏఓలు, విఏఓలు పాల్గొన్నారు.

మండల ప్రజా పరిషత్ ఆవరణలో గేదెల బీభత్సం

- పైప్ లైన్ లీకేజీతో చేరిన నీటిలో పోర్లాడుతున్న గేదెలు
- అపారిశుధ్యానికి నిలయంగా మారిన మండల ప్రజా పరిషత్ ఆవరణ
- చోద్యం చూస్తున్న అధికారులు
- టిడిపి అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాగభూషణం

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రజా సమస్యలు పరిష్కరించవలసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తమ కార్యాలయం చెంతనే అపరిశుభ్యం రాజ్యమేలుతున్నప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తుందని తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పైప్ లైన్ లీకేజీ కారణంగా వృధాగా పోతున్న నీరు ఆవరణలో నిలిచిపోవడం వలన గేదెలు (బర్రెలు) అందులో పోర్లాడుతూ ఆ ప్రాంతాన్ని అపారిశుధ్యానికి నిలయంగా మారుస్తున్నాయన్నారు. నియంత్రించవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపించవలసిన సాక్షాత్తు మండల పరిషత్ అధికారులే, చెంతనే ఉన్న ఈ సమస్యను ప్రతిరోజు చూస్తూ కూడా పట్టించుకోకపోవడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అన్నారు. మండల అభివృద్ధి అధికారులేగాక, అటు ఇంజనీరింగ్ అధికారులు, ఇటు ప్రజాప్రతినిధుల కార్యాలయాలు కూడా ఇక్కడే ఉండడం గమనార్హం అన్నారు. జనవరి 26 రిపబ్లిక్ డే, ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం ఇలా జాతీయ స్థాయి కార్యక్రమాలు జరిగేటప్పుడు జెండా వందనం సైతం ఇదే ప్రాంతంలో నిర్వహిస్తున్నా, ఆ సమయంలో ఆ కార్యక్రమానికి విచ్చేసిన ఉద్యోగులు విద్యార్థిని విద్యార్థులు సైతం నిలబడేందుకు వీలులేని విధంగా ఈ ప్రాంతం తయారైనప్ప టికీ కనీసం కొంత మట్టి వేసి ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయాలి అనే ఆలోచన అటు అధికారుల లోనూ, ఇటు ప్రజాప్రతినిధులలోను కనిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇటువంటి అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా మండల అభివృద్ధి తిరోగమన దిశగా పయనిస్తుందని ఈ సందర్భంగా విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

పిల్లల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : వసతి గృహాల్లోని విద్యార్థుల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని జాయింట్ కలెక్టర్ & ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో వసతి గృహ విద్యార్థుల ఆరోగ్య సంరక్షణపై జేసీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పిల్లలు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై వైద్యాధికారులకు, సహాయ గిరిజన సంక్షేమాధికారులకు పలు సూచనలు, మార్గదర్శకాలను జారీ చేశారు. అనంతరం జేసీ మాట్లాడుతూ హాస్టల్లోని అందరి పిల్లలకు పీహెచ్సీ వైద్యాధికారుల ద్వారా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రతీ ఒక్కరికి హెల్త్ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అనుమానస్పదంగా ఉన్న, గుర్తించిన కేసులకు సకాలంలో చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని, తీవ్రమైన కేసులను ఆలస్యం చేయకుండా ఉన్నత ఆసుపత్రులకు సూచించాలని పేర్కొన్నారు. అలాగే ప్రతీ వసతి గృహంలో పరిశుభ్రత మరియు పారిశుధ్యాన్ని నిర్వహించాలని, వంటశాలలు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండాలని, సురక్షితమైన తాగునీటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్రతీ విద్యార్థికీ వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి అని, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణపై విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు ప్రబలే సమయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హాస్టళ్లలో వ్యాధుల నివారణకు అవసరమైన మందులన్నీ అందుబాటులో ఉంచుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖాధికారులు సమన్వయంతో పిల్లలు ఆరోగ్య సంరక్షణను సమర్థవంతంగా అమలుచేయాలని, పటిష్ట పర్యవేక్షణ ఉండాలని, ఇందుకు అవసరమైన ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. హాస్టల్ పిల్లల ఆరోగ్య స్థితిగతులపై సమీక్ష కోసం వారానికి ఒకసారి నివేదికలను ఐటీడీఏకి సమర్పించాలని జేసీ అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఎ.విజయ శాంతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్.భాస్కరరావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి జి.నాగభూషణ రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్లు, పీహెచ్సీ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, ఏటిడబ్ల్యూఓలు, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి లాభదాయకం

డ్రోన్ల ద్వారా కషాయాలు, ద్రావణాలు స్ప్రేయింగ్

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : ఆధునిక పద్ధతులను అనుసరించి వ్యవసాయ రంగాన్ని లాభసాటి చేసుకోవాలని యంత్రాల ఉపయోగం పెరగాలని అప్పుడే రైతుకు ఖర్చులు తగ్గి లాభాలు వస్తాయని ప్రకృతి వ్యవసాయ ఎన్ఎఫ్ఎ వై.తిరుపతిరావు అన్నారు. మండలంలోని చిన్న బండపల్లి గ్రామంలో గురువారం యంత్రాల ఉపయోగం,వరిలో ప్రస్తుతం పంటను ఆశిస్తున్న సుడి దోమ నివారణకు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో తూటి ఆకుల కషాయం ద్వారా నివారణ చేయొచ్చని రైతులకు సూచించారు. గ్రామంలోని రైతు దేవిప్రసాద్ పొలంలో డ్రోన్ ద్వారా తూటి ఆకుల కషాయం పిచికారీ చేయించారు. ఈ విధంగా డ్రోన్ ద్వారా చేయడం వల్ల కూలీలకు అయ్యే ఖర్చు తగ్గుతుందని, అదేవిధంగా శ్రమ, సమయం రెండు తగ్గుతాయని తెలియజేసారు. తూటి ఆకుల కషాయం తయారీ విధానం కావలసిన పదార్థాలు తూటి ఆకులు పది కేజీలు, ఆవు పంచకం పదిహేను లీటర్లు, నీరు పదిహేను లీటర్లు, కుంకుడుకాయలు 250గ్రాములు ఈ ప్రక్రియను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందుగా పది కేజీలు తూటాకులు తీసుకొని మెత్తగా దంచుకోవాలి, మెత్తగా దంచిన తూటికాడ ఆకులు పదిహేను లీటర్ల నీటిలో వేయాలి. పై రెండింటి మిశ్రమాన్ని ఒక కుండలో పోసి, ఉడికించాలి. చల్లారిన తరువాత ఈ మిశ్రమాన్ని వంద లీటర్ల నీటిని నీటిలో, 15 లీటర్ల ఆవు మూత్రం కుంకుడుకాయ రసము కలిపి బాగా కలియబెట్టాలి. తయారైన మిశ్రమాన్ని ఒక ఎకరా పరిపై మొక్కలు మొదలపై పిచికరి చేయవలెను. దోమపోటును పూర్తిగా నివారిస్తుంది మిగతా పంటలకు పైపైగా పిచికారి చేయాలని సూచించారు. తూటికాడ కషాయం వరిలో సుడిదోమ నివారణకు బాగా పనిచేస్తుందని, అదే విధంగా రసాయన ఎరువులు పురుగు మందులు వినియోగం తగ్గించాలని, ప్రకృతి వ్యవసాయం చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ట్రైనర్ వై.శ్రీరాములు,యూనిట్ ఇంచార్జిలు పి.రమణమ్మ, గంట తవుడు,ఐసిఆర్పీ అప్పలనర్సమ్మ, రైతులు పాల్గొన్నారు.

450 వరద బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా చిన్న మట్టపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని హెచ్చరిక పల్లి గుండు గూడెం అన్నవరం చక్కనపల్లి వడ్డిగూడెం కాలనీ గ్రామాలలో విశ్వ ప్రగామి వయోజన సంస్థ, ములగల వెంకటరమణ ఆధ్వర్యంలో కుటుంబానికి 2500 ఖర్చుతో గ్రామాల నాయకులు గ్రామ పెద్దల చేతుల మీదుగా మొత్తం 450 కుటుంబాలకు 25 కిలోల బిపిటి బియ్యం, 2 లీటర్ల శుద్ధి చేసిన నూనె, 2 కిలోల కందిపప్పు, 2 కిలోల చక్కెర, స్నానపు సబ్బులు, డిటర్జెంట్ సబ్బులు, 250 గ్రాముల టీ పొడి, 1కిలో కారం, 100 గ్రాముల టూత్ పేస్ట్, పసుపు పొడి వంటి కిరాణా సామాగ్రిని ట్రస్ట్ ద్వారా వరద ముంపు బాధిత కుటుంబాలకు పంపిణీ నిర్వహించారు. జి.శివారెడ్డి జి.స్టీఫెన్, ఎం.నానాజీ పిసా కమిటీ సభ్యులు జయరాజు మాట్లాడుతూ గత మూడు నెలలుగా దిగుపస కురిసిన వర్షాలకు నదులు ఉప్పొంగటముతో శబరి గోదావరి సంగ్రామంలో వరదలు మండలాలలో గోదావరి పరివాహరిక ప్రాంతాలైన గ్రామాలను ముంపుకు గురవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వారికి ఎలాంటి సౌకర్యాలు అందించలేదని పరదలు మరో పక్క పర్షాలు కురవడంతో పనులు లేక ఎటు వెళ్లలేని పరిస్థితి ఉందని ఇంతవరకు అధికారుల నుండి గాని ఎలాంటి సహాయం అందలేదని మీరు వచ్చి సరుకులు ఇవ్వటంతో బహు ఆనందంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వప్రగామి సిబ్బంది , ఎ.విజయ్‌రావు వి ఆర్ పురం చర్చి పాస్టర్ డేవిడ్, పెద్దమటపల్లి స్థానిక సువార్తికుడు బోయేజ్, కోటూర్ పాస్టర్ మోజెస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సొంత సమస్యగా భావించి సమస్యలు పరిష్కరించాలి

జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో (పీజీఆర్ఎస్) వచ్చిన రెవిన్యూ, ఇతర సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్, హౌసింగ్, రీసర్వే తదితర అంశాలపై జేసీ రెవిన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీజీఆర్ఎస్ లో వచ్చిన ప్రతీ రెవిన్యూ సమస్యను తమ స్వంత సమస్యగా భావించి, ఏ విధమైన పరిష్కారం కోరుకుంటారో అలా పరిష్కారాన్ని చూపాలని అన్నారు. సాధ్యమైనంత వరకు సమస్యను అర్థం చేసుకొని పరిష్కరించాలని సూచించారు. అధికారులు పనితీరును మార్చుకోవాలని, వేగవంతంగా సమస్యలు పరిష్కరించేలా చొరవ చూపాలని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తును స్వయంగా పరిశీలించి పరిష్కరించాలే తప్పా, దిగువ స్థాయి సిబ్బందికి అప్పగించి నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. ఇందులో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, తప్పులు తావివ్వరాదని జేసీ స్పష్టం చేశారు. మీరు చేసిన పరిష్కారంతో అర్జీదారు సంతృప్తి చెందాలని అన్నారు. సుమోటో కేసుల పరిష్కారంలో రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో ఉందని, ఇదే స్ఫూర్తితో మున్ముందు కూడా పనిచేయాలని కోరారు. గృహాలకు సంబంధించిన దరఖాస్తులన్ని సోమవారం నాటికి పరిష్కారం కావాలన్నారు. వెనుకకు పంపిన దరఖాస్తులే మరలా వస్తున్నాయని, అటువంటివి పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మూడవ విడత రీసర్వే ఇప్పటికే ప్రారంభం కావాల్సి ఉందని, దానిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్లు పి.ధర్మచంద్రా రెడ్డి, ఆర్.దిలీప్ చక్రవర్తి , డిఆర్డిఏ పీడీ ఎం.సుధారాణి,జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి పి.లక్ష్మణరావు, తహసీల్దార్లు, ఆర్ఎస్డిటీలు, ఇతర అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టుపై భయాందోళనలు వద్దు

విశాలాంధ్ర-అరకులోయ : హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణాలపై ఆదివాసి ప్రజలు ఎటువంటి భయాందోళనలు చెందవలసిన పనిలేదని,పనులు తక్షణమే నిలిపివేయబడ్డాయని అల్లూరి జిల్లా పాడేరు డిఎస్పి షేక్ సహబాజ్ అహ్మద్ ధైర్యం చెప్పారు. మండలంలోని బస్కి మారుమూల పంచాయతీ కేంద్రంలో ఆయన పర్యటించి ప్రజలందరినీ కలుసుకొని వారందరినీ ఒక్కచోటికి పిలిచి హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణాల తీరుతెనులపై భరోసా కల్పించారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు పనులు తక్షణమే నిలిపివేయబడ్డాయని భవిష్యత్తులో కూడా ఈ పనులు జరగవని ఆయన స్పష్టపరిచారు. దీనిపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టమైన ప్రకటన చేసిన విషయాలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వం ప్రజలకు కష్టాన్ని, నష్టాన్ని గురి చేసే కార్యక్రమాలకు ఎప్పుడు పాల్పడదని ఆదివాసి ప్రజలంతా హైడ్రో పవర్ ప్రాజెక్టు భయాన్ని మనసులో నుంచి తొలగించివేసి ఎప్పటిలాగే తమ దైనందిన కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని కుటుంబ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అరకు లోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ హిమగిరి, సబ్ ఇన్స్పెక్టర్ జి.గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.